
ANDHRAJYOTHY

ఆంధ్రజ్యోతి



ఏలూరు

జిల్లా వార్తలు

5

గురువారం 3 అక్టోబరు 2024

ఏలూరు ఉష్ణోగ్రతలు
గరిష్ఠం : 36.0
కనిష్ఠం : 26.0



మహాత్ముడికి ఘన నివాళులు

జిల్లావ్యాప్తంగా బుధవారం గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులర్పించారు. గాంధీజీ ఆశయాల సాధనకు కృషి చేద్దామని పిలుపు నిచ్చారు. ఏలూరులో కలెక్టరేట్ ఆవరణలో గాంధీ చిత్రపటానికి కలెక్టర్ వెట్రిసెల్వి, జడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ, జేసి పి.ధాత్రిరెడ్డి, డీఆర్వో పుష్పమణి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

8



డబుల్ ఇంజన్ సర్కార్‌తో సుపరిపాలన

ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి

ద్వారకాతిరుమలలో రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి బుధవారం పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు, మాజీ మంత్రి కేఎస్ జవహర్‌లతో కలసి శంకుస్థాపనలు చేశారు. డ్వాక్రా మహిళలకు చెక్కులను పంపిణీ చేశారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ సుపరిపాలన అందిస్తోందన్నారు. అనంతరం చిన వెంకన్నను దర్శించుకున్నారు.

7

కొత్త రేషన్ కార్డులెప్పుడు..?

- ఎన్నికల కోడ్ తర్వాత ఆగిన కార్డుల మంజూరు
- కూటమి ప్రభుత్వంలో ఇంకా విడుదల కాని మార్గదర్శకాలు
- కొత్త రేషన్ కార్డుల కోసం పెరుగుతున్న అర్జీలు



ఏలూరుసిటీ, అక్టోబరు 2 : కొత్త రేషన్ కార్డుల కోసం లబ్ధిదారులు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు అర్జీలు సమర్పిస్తున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయి 100 రోజులు దాటినా ఇంకా కొత్త రేషన్ కార్డులు మంజూరు విషయంలో మార్గదర్శకాలు విడుదల కాలేదు. రేషన్ కార్డులు మంజూరు అనేది విధాన పరమైన నిర్ణయం కావడంతో కొత్త రేషన్ కార్డులు మంజూరుపై ప్రభుత్వం నుంచి ఆదేశాలు వెలువడాల్సి ఉంది. సార్వత్రిక ఎన్నికల సమయంలో కోడ్ విడుదల కావడంతో అప్పటి నుంచి కొత్త రేషన్ కార్డుల మంజూరు నిలిచిపోయింది. కొత్తగా రేషన్ కార్డులు కావాలని, పేర్లు మార్పు చేయాలని, అడ్రస్‌లు మార్పు చేయాలని, కార్డులలో పిల్లల పేర్లు యాడ్ చేయాలని లబ్ధిదారులు కోరుకుంటున్నారు. దీని కోసం జిల్లా, మండల, డివిజన్ స్థాయిల్లో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలోను అర్జీలు చేస్తున్నారు.

జిల్లాలో రేషన్ కార్డులు 6,41,044

జిల్లాలో ప్రస్తుతం 6,41,044 రేషన్ కార్డులు వరకు ఉన్నాయి. ప్రస్తుతం జిల్లాలో స్ప్లిట్ కార్డులు, రేషన్ కార్డులలో మార్పులు, చేర్పులు, రేషన్ కార్డులలో పేర్లు కలపడం, కొత్తగా రేషన్ కార్డులు మంజూరు చేయాలని లబ్ధిదారులు అర్జీలు పెట్టుకుంటున్నారు. జిల్లాలో ప్రతి వారం 100కు పైగానే రేషన్ కార్డుల కోసం అర్జీలు వస్తున్నట్టు తెలుస్తోంది. రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులు కోసం ఎంతో కాలంగా లబ్ధిదారులు ఎదురు చూస్తున్నారు.

కార్డుల మంజూరుపై వెలువడని ఆదేశాలు

రేషన్ కార్డుల మంజూరు విషయంపై ప్రభుత్వం నుంచి ఆదేశాలు వెలువడాల్సి ఉంది. దాదాపుగా ఆరు నెలల నుం,చి రేషన్ కార్డుల లాగిన్ ఓపెన్ కాకపోవడంతో రేషన్ కార్డు లబ్దిదారుల నుంచి ద రఖాస్తులు తీసుకోవడానికి అవకాశం లేకుండా పోయిందని చెబుతున్నారు. ప్రభుత్వం నుంచి రేషన్ కార్డుల మంజూరు విషయంపై మార్గదర్శకాలు విడుదల అయితేనే గ్రామ/ వార్డు సచివాలయాల్లో లబ్దిదారులు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. గత ప్రభుత్వ హయాంలో కొంతమందికి అర్హత ఉండి రేషన్ కార్డులు వివిధ కారణాలు రద్దు చేయబడ్డాయి. వారు కూడా కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుల మంజూరు విషయంలో త్వరిత గతిన నిర్ణయిం తీసుకోవాలని, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని లబ్దిదారులు కోరుతున్నారు. 'రేషన్ కార్డులు మంజూరు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకుంటుంది. ప్రస్తుతం స్వల్పంగానే రేషన్ కార్డుల కోసం అర్జీలు వస్తున్నాయి. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే రేషన్ కార్డులకు దరఖాస్తులు తీసుకుంటాం'మని డీఎస్‌వో ఆర్ఎస్ఎస్ రాజు తెలిపారు.

నేటి నుంచి దేవీ శరన్నవరాత్రులు



దేవీ శరన్నవరాత్రులు గురువారం నుంచి పన్నెండో తేదీ వరకు వైభవంగా నిర్వహించేందుకు అమ్మవార్ల ఆలయాలు ముస్తాబయ్యాయి. జిల్లాలోని దేవదాయ ధర్మదాయశాఖ ఆధ్వర్యంలోని ఆలయాలతో పాటుగా ప్రైవేట్ ఆలయాలు విద్యుద్దీపాలంకరణలు చేశారు. తొమ్మిది రోజులపాటు పలు అంకరణల్లో అమ్మవార్లు భక్తులకు దర్శనమిస్తారు. ద్వారకా తిరుమల క్షేత్రదేవత కుంకుళ్లమ్మ ఆలయంలోను దసరా ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

నూజివీడుకు కేంద్రీయ విద్యాలయం.. మిథ్యేనా?



రెండేళ్లుగా నిరుపయోగంగా ఉన్న కేంద్రీయ విద్యాలయ తాత్కాలిక భవనాలు

మంజూరై రెండేళ్లయినా కదలిక లేని వైనం

- వైసీపీ సర్కార్‌లో హడావుడి
- రూ.70 లక్షలతో తాత్కాలిక భవనాల పేరుతో ఎంపీపీ పాఠశాల అభివృద్ధి
- మునిసిపల్ నిధులు వెచ్చించడంపై పలు ఆరోపణలు
- ప్రస్తుతం నిరుపయోగంగా భవనాలు

నూజివీడు టౌన్, అక్టోబరు 2 : వైసీపీ ప్రభుత్వంలో నూజివీడులో కేంద్రీయ విద్యాలయం మంజూరైందంటూ దానికి నూజివీడు ట్రిపుల్ ఐటీ వద్ద ఏడు ఎకరాల భూమిని కేటాయించినట్టు ప్రకటించారు. నాటి వైసీపీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు ఒక అడుగు ముందుకు వేసి కేంద్రీయ విద్యాలయం తక్షణం ప్రారంభించేందుకు నూజివీడు ఎంప్లాయిస్ కాలనీలోని పాత ఎంపీపీ పాఠశాల భవనాలకు సుమారు రూ.70 లక్షలు ఖర్చుచేసి మెరుగులుదిద్ది 2022లో హడావుడిగా ప్రారంభించారు. అయితే తాత్కాలిక భవనాలు ప్రారంభించి రెండేళ్లు పూర్తవుతున్నా నేటికీ నూజివీడుకు కేంద్రీయ విద్యాలయం మాత్రం రాలేదు. భవన నిర్మాణాలు ఇతర వసతుల కల్పనను నాటి వైసీపీ ప్రభుత్వం చేపట్టకపోవడాన్ని చూస్తే నూజివీడుకు కేంద్రీయ విద్యాలయం మిథ్యాలయమేనా..? అనే అనుమానం కలుగుతోంది.

కేంద్ర ప్రభుత్వం 2022లో దేశవ్యాప్తంగా 27 కేంద్రీయ విద్యాలయాలను కేటాయించగా, రాష్ట్రానికి ఎనిమిది మంజూరయ్యాయి. వాటిలో ఉమ్మడి కృష్ణా జిల్లా పరిధిలో ప్రస్తుతం ఏలూరు జిల్లా నూజివీడుకు కేటాయించారు. నూజివీడు ఎంప్లాయిస్ కాలనీలోని ఎంపీపీ పాఠశాలలో తాత్కాలికంగా తరగతులను ప్రారంభించాలని భావించగా, ఆ తర్వాత అడుగులు పడలేదు. దీనిపై అప్పటి నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు, ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ న్యూఢిల్లీ వెళ్లి కేంద్రీయ విద్యాలయం కమిషనర్‌ను సైతం కలిసి వచ్చారు. అయినా కేంద్రీయ విద్యాలయం పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారడంతో ఇప్పుడు అసలు ఆ ప్రాజెక్టు అమలులో ఉందా? లేదా? అనే అనుమానాలు కలుగుతున్నాయి.



నూజివీడులో కేంద్రీయ విద్యాలయానికి కేటాయించిన తాత్కాలిక భవనాలు

తాత్కాలిక భవనాలు.. పలు ఆరోపణలు

కేంద్రీయ విద్యాలయం మంజూరు తర్వాత నూజివీడు ట్రిపుల్ ఐటీ వద్ద ఏడు ఎకరాల భూమిని కేటాయించారు. భవన నిర్మాణాలను ప్రారంభించాల్సిన ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేయలేదు. దీంతో ఎమ్మెల్యే ప్రతాప్ హడావుడిగా నూజివీడు ఎంప్లాయిస్ కాలనీలోని ఎంపీపీ పాఠశాలను కేంద్రీయ విద్యాలయంగా సుమారు 70 లక్షల మున్సిపల్ నిధులు వెచ్చించి అభివృద్ధి చేయించడంపై పలు ఆరోపణలు ఉన్నాయి. పాత భవనాలను అంత ఖర్చుపెట్టి అభివృద్ధి చేయడం జిల్లా పరిషత్ ఆస్తులకు మున్సిపల్ నిధులు ఖర్చు చేయడం పైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాస్తవంగా తాత్కాలిక భవనాల పేరుతో వేసిన రేకుల షెడ్డుకు అంత ఖర్చుపెట్టాల్సిన అవసరం లేదు. మరోవైపు జిల్లా పరిషత్‌కు సంబంధించిన ఆస్తిలో మునిసిపల్ నిధులు ఖర్చు చేయడం పైన అనేక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. తాత్కాలిక భవనాలకు సంబంధించి చేసిన ఖర్చుపై విచారణ జరపాలని, నాటి వైసీపీ ప్రభుత్వంలో కాంట్రాక్టర్ల స్వలాభం కోసం లక్షలాది రూపాయల నిధులను దుర్వినియోగం చేశారని, ఆ నిధులు నూజివీడు పట్టణంలో వినియోగిస్తే బావుండేదని, సంబంధిత భవన అభివృద్ధి పై విచారణ చేపట్టాలని నాడు టీడీపీ, జనసేన నాయకులు డిమాండ్ చేశారు.

నిరుపయోగంగా భవనాలు

కేంద్రీయ విద్యాలయం కోసం అభివృద్ధి చేసిన భవనాలు నేటికీ నిరుపయోగంగా ఉండిపోయాయి. కేంద్రీయ విద్యాలయం ప్రాజెక్టు అమల్లో ఉంటే తాత్కాలిక భవనాలను దానికి వినియోగించడం, లేని పక్షంలో మరో కార్యాలయానికి లేదా పాఠశాలకు సంబంధిత భవనాలను వినియోగించడం ద్వారా లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని సద్వినియోగం చేయవచ్చని పలువురు పేర్కొంటున్నారు.

కేంద్రీయ విద్యాలయం వసతులు, సీట్లు ఇలా..

కేంద్రీయ విద్యాలయంలో పాఠ్యాంశాలు సెంట్రల్ సిలబస్‌లో బోధిస్తారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు 50శాతం సీట్లు, రాష్ట్రప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు 25శాతం సీట్లు కేటాయించగా, మిగిలిన 25 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు కేటాయిస్తారు. ఈ పాఠశాల ఏర్పాటు చేయాలంటే ఏడు నుంచి పది ఎకరాల భూమితో పాటు 20 తరగతి గదులు, క్రీడాస్థలం, సిబ్బంది క్వార్టర్లు ఏర్పాటు చేయాలి. కేంద్రప్రభుత్వం విద్యాలయాన్ని మంజూరు చేస్తే రాష్ట్రప్రభుత్వం స్థలం కేటాయింపు, ఇతర వసతులను కల్పించాలి.

ముట్టుకుంటేనే మంట!

- భారీగా పెరిగిన ఉల్లి, వెల్లుల్లి ధరలు
- ఉల్లి కేజీ రూ.70, వెల్లుల్లి రూ.380
- కొనాలంటేనే జంకుతున్న సామాన్యులు



ఏలూరు రూరల్, అక్టోబరు 2 : వంటింటి సరుకులు సామాన్యుల పాలిట భారంగా మారుతున్నాయి. పెరిగిన ధరలతో కొన్నింటిని కొనుగోలు చేయలేని పరిస్థితి నెలకొంది. ఇప్పుడు ఆ జాబితాలో ఉల్లిపాయ, వెల్లుల్లిపాయ చేరింది. ఉల్లిపాయ లేని వంటింటిని ఊహించలేం. కూర వండాలన్నా, పోపు వేయాలన్నా అదే తప్పనిసరి. సాధారణంగా ఉల్లిపాయలను కోస్తుంటే కన్నీళ్ళు వస్తాయి. అటువంటిది ఇప్పుడు అవి కొనాలంటేనే కన్నీళ్లు వస్తున్నాయి. బహిరంగ మార్కెట్లో ఉల్లిధర రూ.70 దాటేసింది. దాంతో రోజురోజుకు ధర పెరుగుతుండ డంతో సామాన్యులు ఉల్లి వాడకాన్ని తగ్గించుకుంటున్నారు.

ఉల్లిపాయ లేకుండా ఏ కూర రుచికరంగా ఉండవు. అవి లేకుండా కూరలు వండాలంటే ఎవరు ఇష్టపడరు. మూడునెలల క్రితం రూ.25 పలికిన ధర నేడు మూడింతలు పెరిగింది. కొత్త పాయలు రూ.60, పాత పాయలు రూ.70కి విక్రయిస్తున్నారు. వరుసగా పండుగలు, శుభ కార్యాలు ఉండడంతో మరింత పెరిగే సూచనలు కనిపిస్తాయి. భారీవర్షాల వల్ల ఉల్లిసాగు తగ్గి దిగుబడి పడిపోయింది. వ్యాపారస్తులు నాణ్యతను బట్టి ధరలు నిర్ణయిస్తున్నారు. రైతు బజారులో ఒక మోస్తారుగా ఉన్న రిటైల్ మార్కెట్లో అధిక ధరలకు అమ్ముతున్నారు. హోల్‌సేల్ వ్యాపారులు సైతం ఇతర రాష్ట్రాల పై ఆధార పడాల్సి వస్తోంది. ఉల్లిగడ్డలు పండించే కర్నూలు పంట ఆలస్యమైంది. వర్షాలు పడి పంట చేతికి రాకపోవడానికి సమయం పడుతుంది.

వెల్లుల్లిదీ అదే దారి

ఉల్లిపాయతో పాటు వెల్లుల్లి ధరలు భారీగా పెరుగుతున్నాయి. కొంతకాలంగా ఆకాశమే హద్దుగా చుక్కలు చూపుతున్నాయి. సామాన్య, మధ్యతరగతి ప్రజలు కొనలేకపోతున్నారు. ఏడాది క్రితం కిలో రూ.100లోపు ఉన్న వెల్లుల్లి ధర ప్రస్తుతం రిటైల్ మార్కెట్‌లో రూ.380కి పెరిగింది. మసాల వంటకాల్లో ప్రధాన అవసరమైన వెల్లుల్లి ధరలు ఇలా పెరగడంతో వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆరునెలలుగా వెల్లుల్లి ధరలు అదుపులోకి రాకపోవడంతో నెమ్మదిగా సామాన్యుడి వంట ఇంటినుంచి వెల్లుల్లి మాయమయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. డిమాండ్‌కు తగ్గ దిగుబడి లేకపోవడంతో ధరల పెరుగుదలకు కారణమని వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి.

నేడు పోలవరం పరిశీలనకు నూతన సీఈవో రాక

పోలవరం, అక్టోబరు 2 : పోలవరం ప్రాజెక్టు నూతన చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అతుల్ జైన్ గురువారం పోలవరం ప్రాజెక్టును పరిశీలించనున్నారు. సీఈవోగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రాజెక్టును సందర్శించడం ఇదే తొలిసారి. నూతనంగా నిర్మించనున్న డయాఫ్రంవాల్, ఈసీఆర్ఎఫ్ డ్యాం, ఇతర ప్రాంతాలను పరిశీలించి రాత్రికి రాజమహేంద్రవరంలో బస చేస్తారు. శుక్రవారం పోలవరం ప్రాజెక్టు కార్యాలయంలో జల వనరులశాఖ అధికారులు, వ్యాప్‌కోస్ , రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో సమస్యలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించనున్నారు. అనంతరం ఈనెల 5వ తేదీన తిరిగి ఢిల్లీ వెళతారని జలవనరులశాఖ అధికారులు తెలిపారు.

ప్రజల సహకారం అవసరం : కలెక్టర్

ఘనంగా స్వచ్ఛతా హీ సేవా ముగింపు ఉత్సవాలు

ఏలూరు సిటీ, అక్టోబరు 2 : భారతదేశ చిత్రపటంలో ఏలూరు స్వచ్ఛ జిల్లాగా ముందుంచేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆకాంక్షించారు. బుధవారం మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని స్వచ్ఛతా హీ సేవా ముగింపు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. జడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, కలెక్టర్ వెట్రిసెల్వి , ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), నగర మేయర్ షేక్ నూర్జహాన్ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం జాతిపిత మహాత్మాంగాంధీ , లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. స్వచ్ఛత హీ సేవా ప్రతిజ్ఞ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా భాగస్వామ్యంతో ప్రజా ప్రతినిధులు, అధికారులు సమష్టి కృషితో ఈ కార్యక్రమ నిర్వహణలో జిల్లా ముందు వరుసలో ఉండడం అభినందనీయమన్నారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని నిరంతరం ప్రజలు నిర్వహించేలాగా యాక్షన్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. జడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న స్వరాజ్యాన్ని సాకారం చేయాలని దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న మెరుగైన పారిశుధ్యానికి ప్రజలు తోడ్పాటు అందించాలని కోరారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ పారి శుధ్యం విషయంలో ప్రజలందరూ భాగస్వాములుగా చేరి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు పూర్తి సహకారం అందించాలని కోరారు. నగర మేయర్ షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ వారానికి రెండు గంటలు స్వచ్ఛతకు కేటాయించాలన్నారు. విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వివిధ పోటీల విజేతలకు సర్టిఫికెట్లు అందజేశారు. డీఆర్వో పుష్పమణి, జడ్పీ సీఈవో కేఎస్ఎస్ సుబ్బారావు, డీపీవో తూతిక శ్రీనివాస విశ్వనాథ్ , కమిషనర్ ఎన్ భానుప్రతాప్, సెట్‌వెల్ సీఈవో ప్రభాకర్, డీఎస్‌డీవో శ్రీనివాసరావు, ఐసీడీఎస్ పీడీ కె.పద్మావతి, డీఆర్‌డీఏ పీడీ ఆర్.విజయరాజు, ఎల్‌డీఎం నీలాద్రి తదితరులు పాల్గొన్నారు.

రైతు ఫీల్డ్ బుక్ ఆవిష్కరణ

మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రచురించిన ఉద్యానవన పంటల పెంపకం- 2024-25 ఆర్థిక సంవత్సరంలో సన్నచిన్నకారు రైతులకు ప్రభుత్వం అందించే రాయితీ, ఆర్థిక ప్రోత్సాహంపై ప్రచురించిన రైతు ఫీల్డ్ బుక్‌ను కలెక్టర్ వెట్రిసెల్వి ఆవిష్కరించారు. ఉద్యాన పంటలకు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని సద్వినియోగించుకోవాలని సూచించారు. ఆయిల్‌పామ్‌కు ఉపాధి హామీ పథకం ద్వారా మొత్తం మూడేళ్లకు కలిపి రూ. 55,700, ఉద్యాన శాఖ ద్వారా 60 మొక్కలకు సంబంధించి ఎరువులు, మొక్కలకు కలిపి మెటీరియల్ సబ్సిడీ ద్వారా రూ. 2,88,660 చెల్లిస్తారన్నారు. డ్వామా పీడీ అరవపల్లి రాము, జడ్పీ సీఈవో సుబ్బారావు, డీపీవో శ్రీనివాస్ విశ్వనాథ్ పాల్గొన్నారు.

ఖైదీలు సత్ప్రవర్తనతో జీవించాలి

- ఎస్పీ కేపీఎస్ కిశోర్ హితవు
- జిల్లా జైలులో ఖైదీల సంక్షేమ దినోత్సవం

ఏలూరు క్రైం, అక్టోబరు 2 : క్షణికావేశంలో కాని, చెడు వ్యసనాల వల్ల కాని నేరాలకు అలవాటు పడిన వారు మహాత్మా గాంధీ చరిత్ర చదివి పరివర్తన చెందాలని జిల్లా ఎస్పీ కేపీఎస్ కిశోర్ ఖైదీలకు సూచించారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని ఏలూరు జిల్లా జైలులో బుధవారం నిర్వహించారు. మహాత్మా గాంధీ చిత్రపటానికి అధికారులందరు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్పీ మాట్లాడుతూ మహాత్మా గాంధీ చరిత్ర ఎప్పుడు చదివినా నిరంతరం అనేక కొత్త విషయాలు గ్రహించవచ్చన్నారు. ఆఫ్రికా దేశంలో జాతి అహంకారంపై శాంతియుతంగా పోరాటం చేసిన విధానాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. శాంతి యుతంగా పోరాటం చేసి మన దేశానికి స్వాతంత్ర్యం సాధించారన్నారు. తప్పులు చేసిన ప్రతి ఒక్కరు మంచి ప్రవర్తన అలవర్చుకుని సమాజంలో గౌరవంగా జీవించాల న్నారు. పరివర్తన చెందిన ఖైదీలకు పోలీస్ వ్యవస్థ ద్వారా నడపబడుతున్న పోలీస్ పెట్రోల్ బంకులో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు. జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ ఎవ్వరు కూడా పుడుతూనే నేరస్తులు కారని, కొంతమంది చెడు అలవాట్లకు అలవాటు పడి నేరాలకు పాల్పడి కారాగారాలకు వస్తున్నారన్నారు. క్షణికావేశంలో చేసిన తప్పులు జీవితంలో మళ్లీ చేయకుండా సమాజంలో గౌరవవంగా జీవించాలని సూచించారు. పోక్సో కోర్టు జిల్లా జడ్జి ఎస్.ఉమాసునంద, రెండవ అదనపు జిల్లా జడ్జి మంగతాయారు, డీఎల్ఎస్ఏ సెక్రటరీ రత్న ప్రసాద్, జిల్లా జైలు సూపరింటెండెంట్ సీహెచ్‌ఆర్‌వీ స్వామి, జైలర్‌లు కె.వెంకటరెడ్డి, కె.శ్రీనివాసరావు, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ మల్లేశ్వరరావు, వన్‌టౌన్ సీఐ సత్యనారాయణ, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ ఎం.సుబ్బారావు, ఏలూరు టూటౌన్ సీఐ వైవీ రమణ, ఏలూరు రూరల్ ఎస్ఐ సీహెచ్ దుర్గాప్రసాద్, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ వి.కాంతిప్రియ పాల్గొన్నారు.



ఖైదీల సంక్షేమ దినోత్సవంలో పాల్గొన్న ఎస్పీ కేపీఎస్ కిశోర్, జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి, అధికారులు

మద్యం షాపుల ఏర్పాటుకు రెండు దరఖాస్తులు

ఏలూరు క్రైం, అక్టోబరు 2 : జిల్లాలో నూతన ఎక్సైజ్ పాలసీ విధానం మేరకు మద్యంషాపుల ఏర్పాటుకు బుధవారం కైకలూరు మండలానికి సంబంధించి రెండు దరఖాస్తులు వచ్చాయి. జిల్లాలో ఇంకా ఎక్కడా దరఖాస్తులను దాఖలు కాలేదు. అమావాస్యను పురస్కరించుకుని దరఖాస్తులను దాఖలు చేయలేదని తెలుస్తోంది. ఈనెల 4వ తేదీన మంచిరోజు కావడంతో దరఖాస్తులు విరివిగా వస్తాయని అంచనా వేస్తున్నారు. జిల్లాలో నూతన ఎక్సైజ్ పాలసీ విధానంలో 144 మద్యం షాపులు ఏర్పాటుకు అధికారులు చర్యలు చేపట్టారు. దరఖాస్తులను ఈనెల 9వ తేదీ సాయంత్రం 5గంటల వరకూ ఆన్‌లైన్‌లో కాని ఆఫ్‌లైన్లో కాని స్వీకరించనున్నారు. దరఖాస్తులను ఏలూరు, భీమడోలు, చింతలపూడి, జంగారెడ్డిగూడెం, పోలవరం, నూజివీడు, కైకలూరు ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్లలో స్వీకరించడానికి ప్రత్యేక చర్యలను చేపట్టారు. వచ్చిన దరఖాస్తులను 11వ తేదీ ఉదయం 8 గంటలకు ఏలూరు మినీ బైపాస్ రోడ్డులో చలసాని గార్డెన్స్ కల్యాణ మండపంలో జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో లాటరీ విధానంలో డ్రా తీయనున్నారు. అనంతరం అదే రోజు లైసెన్సులను మంజూరు చేయనున్నారు. 12వ తేదీ నుంచి నూతన షాపులు ప్రారంభం కానున్నాయి.


ఎంపీ పురందేశ్వరికి శ్రీవారి చిత్రపటం అందజేస్తున్న ధర్మకర్త నివృతరావు

డబుల్ ఇంజన్ సర్కార్‌తో సుపరిపాలన

రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి

ద్వారకాతిరుమల, అక్టోబరు 2: రాష్ట్రంలో గత ఐదేళ్లుగా కుంటుబడిన అభివృద్ధిని డబుల్ ఇంజన్ సర్కార్ గాడిలో పెడుతూ సుపరిపాలన అందిస్తోందని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. ద్వారకాతిరుమలలో రూ.1.50 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఆమె గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు, మాజీ మంత్రి కెఎస్ జవహర్‌లతో కలసి శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం వద్ద డ్వాక్రా మహిళలకు చెక్కులు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ గాంధీ జయంతి రోజున ఎన్ఆర్ జీఎస్ నిధుల ద్వారా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఇటీవల రాష్ట్రంలో సంభవించిన వరదలకు కేంద్రం నుంచి రూ.1400 కోట్లు సాయాన్ని అందించామన్నారు. టీడీపీ నాయకులు లంకా సత్యన్నారాయణ, పోలిన శ్రీను, మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, మొగతడకల శ్రీనివాసరావు, డీవీఎస్ చౌదరి, మాజీ జడ్పీటీసీ లక్ష్మీరమణి, దేవరపల్లి రాయుడుబాబు, పాకలపాటి గాంధీ, నాదెళ్ల సురేంద్రనాథ్ చౌదరి, ఏపూరి దాలయ్య, ఓం ప్రకాష్‌చౌదరి, పాతూరి సహృదయ్, కిషోర్, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఉదయం చిన వెంకన్న ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. అర్చకులు వారికి శ్రీవారి శేషవస్త్రాలను అందించి వేదాశీర్వచనం పలికారు.ఆలయ అనువంశిక ధర్మకర్త ఎస్వీ నివృతరావు వారికి స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు.


శ్రీరామునికిచ్చే ధనుర్బాణాలతో పూజలు జరిపించుకుంటున్న శ్రీనివాసశాస్త్రి కుటుంబ సభ్యులు

శ్రీవారి సన్నిధిలో అయోధ్య రామయ్య ధనుర్బాణాలు

ద్వారకాతిరుమల, అక్టోబరు 2: అయోధ్య శ్రీరామునికి అందచేసే వెండి ధనుర్బాణాలు బుధవారం రాత్రి చినవెంకన్న సన్నిధికి తీసుకువచ్చారు. హైదరాబాద్‌కు చెందిన చల్లా శ్రీనివాసశాస్త్రి కుటుంబం ఈ ధనుర్బాణాలను ద్వారకా తిరుమలేశుని సన్నిధిలో ఉంచి ప్రత్యేక పూజలు జరిపించారు. 13 కేజీల వెండి, కేజీ బంగారంతో వీటిని తయారు చేయించినట్లు శాస్త్రి తెలిపారు. శాస్త్రి కుటుంబ సభ్యులు ఆలయంలో స్వామి, అమ్మవార్లను దర్శించి ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం ఆయనకు ఆలయ అర్చకులు స్వామివారి శేషవస్త్రాన్ని కప్పి వేదాశీర్వచనం పలికారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు మంజుల

ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక నిర్ణయాలపై నిరంతర పోరాటం

ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు మంజుల

ఏలూరు అర్బన్, అక్టోబరు 2 : పారిశ్రామిక వేత్తలకు అనుకూలమైన నిర్ణయాలు తీసుకుంటూ ప్రభుత్వాలు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లకు తీవ్ర ద్రోహం చేస్తున్నాయని ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చెన్నుపాటి మంజుల ధ్వజమెత్తారు. బుధవారం స్థానిక సుబ్బమ్మదేవి మున్సిపల్ హైస్కూలులో నిర్వహించిన ఏపీటీఎఫ్ జిల్లా ఉద్యమ అధ్యయన తరగతుల ప్రారంభ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వాలు ఏవైనప్పటికీ ఏపీటీఎఫ్ తన వైఖరిని మార్చకుండా విద్యారంగ సమస్యలపైనా, ఉపాధ్యాయుల సమస్యలపైనా నిరంతరం పోరాడుతూనే ఉందన్నారు. పెన్షన్, గ్రాట్యుటీ, కమ్యుటేషన్, ఇంక్రిమెంట్ వంటి సౌకర్యాలను సాధించుకోవడం ఏపీటీఎఫ్ వల్లే సాధ్యపడిందన్నారు. సంఘ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి పాండురంగ వరప్రసాద్ మాట్లాడుతూ పాతపెన్షన్ రద్దు, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ నియామకాలు వంటివన్నీ పారిశ్రామిక వేత్తలకు అనుకూలమైన ప్రభుత్వ నిర్ణయాలేనని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాల పెంపుదల ఉండటం లేదన్నారు. పలు తీర్మానాలను ఆమోదించారు. అధ్యయన తరగతుల్లో ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామారావు, రెడ్డిదొర, రాష్ట్ర కార్యదర్శి సాల్మన్‌రాజు, సంఘ నాయకులు శ్యాంసుందర్, సోమేశ్వరరావు, దొరబాబు, నారాయణ, రమాదేవి, ప్రకాష్‌రావు, గణేష్, కుటుంబరావు, రంగావలి, మండల, పట్టణ శాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.


శంకుస్థాపన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతమనేని

కండ్రిగ నరసింహపురంలో బయో గ్యాస్ ప్లాంట్

దెందులూరు, అక్టోబరు 2 : దెందులూరు మండలం కండ్రిగ నరసింహపురం గ్రామ పరిధిలో రూ.300 కోట్లతో హెచ్‌పీసీఎల్ ఆధ్వర్యంలో నిర్మించనున్న బయో గ్యాస్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌రావు పాల్గొన్నారు. వర్చువల్ పద్ధతిలో ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు.హెచ్‌పీసీఎల్ కంపెనీ ప్రనిధులతో చింతమనేని ప్లాంట్ నిర్మాణపనులపై చర్చించారు. అనంతరం ప్లాంట్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాగంటి నారాయణప్రసాద్, కుచ్చెర్లపాటి పాటేశ్వరావు, పర్వతనేని రామకృష్ణ, వెంకట్రావు, రాజా మోతుకూరి నాని, శ్రీనివాసరావు, మధుబాబు, కంపెనీ ప్రతినిధులు ఉన్నారు





భీమవరం మునిసిపల్ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి శ్రీనివాసవర్మ, ఎమ్మెల్యే రఘురామ, కలెక్టర్, పారిశుధ్య కార్మికులకు సత్కారం.. ఏలూరులో కార్మికులను సత్కరిస్తున్న కలెక్టర్, జడ్పీ చైర్మన్

స్వచ్ఛత ఒక ఉద్యమంలా చేపట్టాలి

కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

భీమవరం టౌన్, అక్టోబరు 2 : స్వచ్ఛతా కార్యక్రమాలు ఒక ఉద్యమంలా చేపట్టాల్సిన అవసరం ఉందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. గాంధీ జయంతి పురస్కరించుకొని స్వచ్ఛతా హి సేవ ముగింపు కార్యక్రమం బుధవారం భీమవరం మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో నిర్వహించారు.మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి మంత్రి శ్రీనివాస్ వర్మ, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే పూలమాలలు వేసే ఘనంగా నివాళులర్పించారు. బహదూర్ శాస్త్రి పుట్టినరోజు కూడా కావడంతో వేదిక మీద ఏర్పాటు చేసిన లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వర్మ మాట్లాడుతూ బాపూజీ కలలు గ్రామ స్వరాజ్యం నిర్మాణానికి అందరూ కృషి చేయాలన్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని ప్రారంభించి గ్రామాలకు నిధులు కేటాయించారన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ స్వచ్ఛత అనేది ప్రతి ఒక్కరిలో అంతర్లీనంగా ఉండాలని దానిని అన్ని ప్రాంతాల్లో అమలుకు కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యేలు పులపర్తి రామాంజనేయులు, పితాని సత్యనారాయణ, కనుమూరు రఘు రామకృష్ణ రాజు మాట్లాడారు. అనంతరం స్వచ్ఛతా హి సేవ అవార్డుల ప్రదానం, వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయభాస్కరరావు, అడిషనల్ ఎస్పీ భీమారావు, డిప్యూటీ కలెక్టర్ శివనారాయణరెడ్డి, ఆర్డీవోలు కెప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఖైభవానీ శంకరీ, దాసిరాజు, కమిషనర్ రామచంద్రారెడ్డి, తహసీల్దార్ రాంబాబు, చెరుకువాడ రంగసాయి, కంతేటి వెంకట్రాజు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

సత్కరించిన జిల్లా కలెక్టర్, జడ్పీ చైర్‌పర్సన్

ఏలూరు సిటీ, అక్టోబరు 2: స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా పలువురు పారిశుధ్య కార్మికులను జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీలు సత్కరించారు. ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని స్వచ్ఛభారత్‌లో వారి పాత్ర విశిష్టమైనదని కొనియాడారు. జడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ సమాజం నిద్ర లేవకముందే గ్రామాలు, నగరాలు, పట్టణాల్లో ఆయా ప్రాంత పారిశుధ్య కార్మికులు స్వచ్ఛభారత్ సంకల్పంతో శుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగస్తులవుతున్నారన్నారు.పారిశుధ్య కార్మికులు నీలపు సామ్రాజ్యం, బంగారు చిన్న సీతమ్మ, కనకం నాగశ్రీనివాసరావు, కె.దుర్గారావు, కె.కుమారి, బంగారు శంకర్రావు, బంగారు రాజు, బట్టు బసవరాజు, బట్టు నాగబాబు, బంటి నూకాలమ్మ, తోటకూరి ప్రదీప్‌కుమార్, బొంతు సంజీవ్‌కుమార్, చిన్న రామారావు, సేనాపతి పెద్దిరాజు, దాసు, మారుతీరావు, భాస్కరరావు, బొల్లారపు రాఘవులు, మరియదాసు, కె.వెంకటేశ్వరరావు, వట్లూరు గ్రామ పంచాయతీకి చెందిన నవీన్‌కుమార్, పిల్లా రవి, ఎస్.బాబారావు, తంబీలను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. డీఆర్వో పుష్పమణి, జడ్పీ సీఈవో సుబ్బారావు, డీపీవో శ్రీనివాస విశ్వనాథ్, మున్సిపల్ కమిషనర్ భానూ ప్రతాప్ డీఆర్‌డీఏ పీడీ విజయరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని స్వచ్ఛభారత్ సభకు కొత్త పట్టిసీమ సర్పంచ్


ప్రధాని మోదీ సభలో మాట్లాడుతున్న సర్పంచ్ విజయదుర్గ

పోలవరం, అక్టోబరు 2 : మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన విజ్ఞాన భవన్‌లో బుధవారం జరిగిన స్వచ్ఛభారత్ దివస్ కార్యక్రమంలో కొత్తపట్టిసీమ సర్పంచ్ మైగాపుల విజయదుర్గ పాల్గొని పంచాయతీలలో పారిశుధ్య నిర్వహణపై మాట్లాడారు. రాష్ట్రంలో 8 పంచాయతీల నుంచి సర్పంచ్‌లు హాజరయ్యారు. పోలవరం మండలంలో నూతనంగా ఏర్పడిన కొత్త పంచాయతీ కొత్త పట్టిసీమ గ్రామానికి తొలి సర్పంచ్‌గా విజయదుర్గ ఎన్నికవడమే కాకుండా ఆమె ఆధ్వర్యంలో ఉత్తమ పంచాయతీగా ఎంపికవడంతో ప్రధాని సభకు ఆహ్వానం అందింది.

సీతాఫలం ఔషధాలు పుష్కలం



మార్కెట్‌ను ముంచెత్తుతున్న సీతాఫలాలు

గణపవరం, అక్టోబరు 2: సీజనల్‌గా లభించే పండ్లలో సీతాఫలాలకు ప్రత్యేక స్థానం ఉంది. ఆరోగ్యపరంగా పేరొందిన సీతాఫలాలు వర్షాలు సమృద్ధిగా పడే కాలంలోనే ఎక్కువగా లభిస్తాయి. ముఖ్యంగా తూర్పు గోదావరి జిల్లా రాజానగరం, రాజమండ్రి, పరిసర మెట్ట ప్రాంతాలు, ఖమ్మం, తదితర ప్రాంతాల నుంచి పుష్కలంగా లభించే సీతాఫలాలను ఉమ్మడి జిల్లాల్లో అధికంగా విక్రయిస్తున్నారు. గణపవరం మార్కెట్ బొబ్బిలి వంతెన వద్ద భీమవరం, తాడేపల్లిగూడెం, ఏలూరు రహదారుల వెంబడి ఈ సీతాఫలాల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ముఖ్యంగా తూర్పుగోదావరి జిల్లాలకు చెందిన ఈ సీతాఫలాలు రుచిలో సిమ్లా యాపిల్‌ను మరిపిస్తాయి. దీని ధర సైతం ప్రస్తుతం యాపిల్ పండ్లను సైతం మించిపోయింది. గుజ్జుఎక్కువ, గింజ తక్కువగా ఉంటుంది. మెట్ట ప్రాంత సీతాఫలాలు అయితే గింజెక్కువ, గుజ్జు తక్కువ ఉంటుంది.


గణపవరంలో సీతాఫలాలు విక్రయిస్తున్న వ్యాపారి

అందుకే వినియోగదారులు తూర్పు గోదావరికి చెందిన సీతాఫలాలపై మక్కువ చూపుతున్నారు. ఒకప్పుడు విస్తారంగా సీతాఫలాల తోటలు అధికంగా ఉండేవి. జాతీయ రహదారుల పక్కన సీతాఫలాల తోటలు ఉండేవి. ప్రస్తుతం రియల్ ఎస్టేట్ పుణ్యమా తోటలు తగ్గిపోయాయి మెట్ట ప్రాంతాల్లో కూడా సీతాఫలాల తోటలు తగ్గుముఖం పట్టడంతో పండ్లకు డిమాండ్ ఏర్పడింది. మార్కెట్‌లో సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో ఇవి పుష్కలంగా లభిస్తాయి. ఏళ్ళ తరబడి సీతాఫలాల విక్రయాల ద్వారా స్థానికంగా జీవనోపాధి పొందుతున్నారు. మెట్టప్రాంతం, ఏజెన్సీ , తూర్పుగోదావరి రాజనగరంలో లభిస్తున్న సీతాఫలాలను కొనుగోలు చేసి ఇక్కడ మార్కెట్‌కు తీసుకొస్తున్నారు. ప్రస్తుతం సీతాఫలాలు డజను 150 నుంచి 300 వరకు సైజును బట్టి విక్రయాలు జరుగుతున్నాయి. అలాగే ఇక్కడ సీతాఫలాలు కొనుగోలు చేసి హైదరాబాదు, చెన్నై, లాంటి ప్రాంతాలకు బస్సుల మీద కూడా బంధువులకు పంపిస్తున్నారు.

ఆరోగ్యానికి దివ్యౌషధం

సీతాఫలాల్లో బీ-6, విటమిన్ సీ, పొటాషియం, ఐరన్ పుష్కలంగా ఉంటుంది. మానసిక స్థితిని నియంత్రించడంలో సహాయపడుతుంది. మెదడును బలోపేతం చేస్తుంది. రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుంది. ఈ సీజన్‌లో సీతాఫలాలు తింటే రోగాల బారీన పడకుండా కాపాడుతుంది. రక్తపోటును అదుపులో ఉంచుతుంది. జీర్ణవ్యవస్థను కాపాడుతుంది. రక్తహీనతతో బాధపడే వారికి ఈ పండు దివ్య ఔషదం. కీళ్ళ నొప్పులకు కూడా చెక్ పెడు తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఈ పండులో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయని వైద్యులు చెబుతున్నారు.

క్రైమ్ కార్నర్



ఆటోను ఢీకొట్టి వ్యాన్ బోల్తా ..ఇద్దరికి గాయాలు

జంగారెడ్డిగూడెం, అక్టోబరు 2 : జంగారెడ్డిగూడెం ఎస్సార్ పెట్రోల్ బంక్ వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరికి గాయాలయ్యాయి. కొయ్యలగూడెం మండలం బయ్యనగూడెం గ్రామానికి చెందిన వెంకటేశు, జోగి రాఘవులు బుధవారం ఉదయం కూలీ పని నిమిత్తం జంగారెడ్డిగూడెం మండలం వేగవరం గ్రామానికి ఆటోలో వెళ్తున్నారు. ఎస్సార్ బంక్ వద్దకు వచ్చేసరికి రాజమండ్రి వైపు వెళుతున్న ఐషర్ వ్యాన్ వేగంగా వచ్చి ఆటోను ఢీకొట్టి రోడ్డుపై బోల్తా పడింది. ఆటోలో ఉన్న వెంకటేశు, జోగి రాఘవులకు తీవ్రగాయాలవగా ఆటో డ్రైవరుకు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు 108 అంబులెన్సుకు సమాచారమివ్వగా అంబులెన్సులో ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఆసుపత్రి అవుట్ పోస్టు పోలీసు సిబ్బంది బాధితుల నుంచి వివరాలు సేకరించారు.

40 వేల కిలోల చికెన్ వ్యర్థాలు స్వాధీనం

పెదపాడు, అక్టోబరు 1 : చేపల చెరువుల్లో మేతగా వేసేందుకు సుదూర ప్రాంతాల నుంచి కుళ్లిన చికెన్ వ్యర్థాలను మండలంలోని పలు గ్రామాల్లోని చేపల చెరువులకు తరలిస్తున్నారనే సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడి నాలుగు ఐషర్ వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లుగా పెదపాడు ఎస్సై కట్టా శారదా సతీష్ తెలిపారు. పలు చోట్ల నిర్వహించిన తనిఖీల్లో వాహనాలతో పాటుగా వాహనాల్లోని (ఒక్కొ వాహనంలో 10 టన్నులు) సుమారు 40 వేల కిలోల చికెన్ వ్యర్థాలను స్వాధీనం చేసుకుని వాటిని గ్రామాలకు దూరంగా గొయ్యి తీసి పూడ్చి పెట్టించినట్లుగా తెలిపారు. చికెన్ వ్యర్థాల రవాణాను అడ్డుకునేందుకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటున్నట్లుగా తెలిపారు. వాహన, చెరువు యజమానులతో పాటుగా వాహన డ్రైవర్లపై పెదపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


బొర్రంపాలెంలో విచారణకు వచ్చిన డీఎస్పీ వెంకటేశ్వరావు

బొర్రంపాలెంలో అట్రాసిటీ కేసు విచారణ

టి.నరసాపురం, అక్టోబరు 2: మండలంలోని బొర్రంపాలెంలో బుధవారం పోలవరం డీఎస్పీ వెంకటేశ్వరరావు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు విచారణ నిర్వహించారు. గతనెల 22న గ్రామానికి చెందిన తోట ప్రసాద్ మరికొందరు అదే గ్రామానికి చెందిన ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారిని కులం పేరుతో దూషించారని గ్రామస్థులు ఆందోళన చేసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసిన పోలీసులు గ్రామంలో విచారణ చేపట్టారు. ఇరువర్గాల వారిని విచారించి వివరాలు సేకరించారు. ఆయన వెంట ఎస్సై ఎం.జయబాబు ఉన్నారు.

హెడ్‌కానిస్టేబుల్,హోంగార్డులపై దాడి

ఏలూరు క్రైం, అక్టోబరు 2 : రాత్రి గస్తీ విధి నిర్వహణలో ఉన్న హెడ్ కానిస్టేబుల్‌పై ముగ్గురు వ్యక్తులు దాడిచేయగా అటు వెళ్ళిన హోమ్ గార్డుపై కూడా దాడి చేశారు. ఈ సంఘటన పెదపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 1వ తేదీ అర్థరాత్రి జరిగింది. పెదపాడు పోలీస్ స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ చింతపల్లి కృష్ణ ఆసుపత్రి వైద్యులకు ఇచ్చిన సమాచారం మేరకు పెదపాడు పోలీస్ స్టేషన్‌లో ఈనెల 1వ తేదీ రాత్రి 9 గంటల సమయం నుంచి గస్తీలో ఉన్నారు. అతనితో పాటు హోంగార్డు నాగేశ్వరరావు కూడా ఉన్నారు. అర్ధరాత్రి 1 గంట సమయంలో తాళ్ళమూడి గ్రామ సమీపంలో ఉన్న భారత్ పంజాబీ దాబా దగ్గర గొడవ జరుగుతుందని సమాచారం అందడంతో వీరిద్దరూ అక్కడికి వెళ్ళారు. అక్కడ ముగ్గురు వ్యక్తులు గొడవ చేస్తుండగా ఎందుకు ఈ సమయంలో ఇక్కడ గొడవ చేస్తున్నారని అడగడంతో ఆ ముగ్గురు కలిసి హెడ్‌కానిస్టేబుల్‌ను కొట్టారు. అడ్డువెళ్ళిన హోంగార్డు నాగేశ్వరరావును కూడా రాళ్ళతో కొట్టారు. వారిని అదుపులోకి తీసుకోవాలని ప్రయత్నించినా ముగ్గురు కొట్టి పారిపోయారు. దాడికి పాల్పడింది తాళ్ళమూడికి చెందిన కంభం విజయ్, కంభం అజయ్, కంభం జగదీష్‌లుగా గుర్తించారు. గాయాలైన హెడ్ కానిస్టేబుల్ కృష్ణ ఏలూరు ప్రభుత్వాసుపత్రికి వచ్చి చికిత్స పొందారు. ఈ సంఘటనపై ఆసుపత్రి వైద్యులు ఎమ్మెల్సీగా నమోదు చేసి ఆసుపత్రి ఔట్‌పోస్టు పోలీసులకు సమాచారం ఇచ్చారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

పెదపాడు, అక్టోబరు 2 : దెందులూరు మండలం కొవ్వలి గ్రామానికి చెందిన కీర్తి సుధీర్‌బాబు మంగళవారం ఏపూరు వద్ద గడ్డి మందు తాగి అపస్మారక స్థితికి వెళ్లడంతో చికిత్స నిమిత్తం తొలుత ఏలూరు ప్రభుత్వాసుపత్రికి, అక్కడి నుంచి విజయవాడకు తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. పెదపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


చోరీ జరిగిన ఇంట్లో పరిశీలిస్తున్న ఎస్ఐ నాగరాజు

ఆకివీడులో చోరీ..బంగారం, నగదు అపహరణ

ఆకివీడు, అక్టోబరు 2 :ఇంటి తాళాలు పగలకొట్టి బంగారం, వెండి, నగదు చోరీ చేశారు. ఆకివీడు సాలిపేటలో బత్తులు జీవరత్నం, వనజలు సుమారు 26 ఏళ్ల నుంచి అద్దెకు ఉంటున్నారు. వనజ మెప్మా యానిమేటరుగా పని చేస్తున్నారు. ఇటీవల తాళ్ళకోడులో ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో ఇల్లు నిర్మించుకొని అక్కడ ఉంటున్నారు. పెద్ద కుమారుడు పవన్, భార్య సాలిపేటలో ఉంటున్నారు. పవన్ భార్య కోచింగ్ కోసమని వేరే ఊరు వెళ్లింది. వనజ మంగళవారం డ్వాక్రా సొమ్ము నగదు రూ.68 వేలు వసూలు చేసి పవన్ ఉంటున్న ఇంట్లో పెట్టి తాళాలు వేసుకొని వెళ్లిపోయింది. బుధవారం మెప్మా కార్యాలయంలో గాంధీజీ జయంతి వేడుకల్లో పాల్గొని సాలిపేట ఇంటికి వెళ్లేసరికి ఇంటి తాళం పగలు కొట్టి ఉంది. బీరువాలో ఉండాల్సిన నగదు రూ.68 వేలు, నాలుగు కాసులు బంగారు వస్తువులు, వెండి వస్తువులు లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్ఐ నాగరాజు వచ్చి పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న విద్యార్థులు, ఆచార్యులు

ఏపీ నిట్‌లో గాంధీ జయంతి

తాడేపల్లిగూడెం అర్బన్, సెప్టెంబరు 2 : మహనీయుల ఆశయాలను ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పీ.దినేష్ శంకర్ రెడ్డి అన్నారు. బుధవారం నిట్ ప్రాంగణంలో జాతిపిత మహాత్మా గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వారి విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళుల ర్పించారు. డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ డాక్టర్ జీవీ వీరేష్‌కుమార్, అసోసియేట్ డీన్‌లు డాక్టర్ కిరణ్‌తీపర్తి, డాక్టర్ సందీప్, ఆచార్యులు డాక్టర్ రాముడు పాల్గొన్నారు.


పెదనింద్రకొలను గాంధీ భవనంలో సర్వోదయ మండలి నిర్వహించిన పోటీల విజేతలకు బహుమతులు పంపిణీ

పెదనింద్రకొలనులో శాంతి ర్యాలీ

నిడమర్రు అక్టోబరు 2 : మహాత్మాగాంధీ సిద్ధాంతాలైన సత్యం, అహింస, సత్యాగ్రహం, స్వచ్ఛత విధానాలను ప్రతిఒక్కరూ ఆచరించాలని జిల్లా సర్వోదయ మండలి ప్రధాన కార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు అన్నారు. బుధవారం గాంధీ జయంతి సందర్భంగా పెదనింద్రకొలను గాంధీ భవన్‌లో గాంధీ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి అనంతరం పూలమాలలు వేశారు. సర్వమత ప్రార్ధనలు నిర్వహించి గాంధీకి ఘనమైన నివాళులర్పించారు. గాంధేయవాదులు కొండ్రెడ్డి సర్వేశ్వరరావు (ఉంగుటూరు) రుద్రరాజు బంగారాజు (ఫత్తేపురం)లను ఘనంగా సత్కరించారు. పాఠశాల విద్యార్థులకు గాంధీ జీవితచరిత్రపై జిల్లాస్థాయిలో వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. పెదనింద్రకొలనులో శాంతి ర్యాలీ నిర్వహించారు. గాంధీ స్మారక నిధి చెర్మన్ కాజా పూర్ణ చంద్ర గాంధీ, పెదనింద్రకొలను సర్పంచ్ ముగ్గళ్ళ యాకోబు, గాంధేయవాదులు సాగిరాజు జానకిరామరాజు, ఆర్.వి.ఎస్.రాజు, మంత్రబుడ్డి అప్పారావు, గట్టిం మాణిక్యాలరావు, శరణాల మాలతీరాణి, కొచ్చర్లపాటి సుబ్బరాజు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


గరగపర్రులో ఇరు వర్గాలతో చర్చిస్తున్న పోలీసు, రెవెన్యూ, పంచాయతీ, గ్రామ పెద్దలు

గరగపర్రులో శ్మశాన వాటిక వివాదం

రోడ్డుపై బైఠాయించిన ఇరు వర్గాలు

పాలకోడేరు, అక్టోబరు 2: గరగపర్రులో రెండు వర్గాల మధ్య వివాదం చెలరేగింది. శ్మశాన వాటికకు ప్రధాన రహదారి నుంచి వెళ్ళేందుకు రహదారి ఇవ్వాలంటూ దళితులు రోడ్డెక్కగా ఆ ఖాళీ స్థలం మసీదు కోసం ఉపయోగిస్తున్నట్లుగా ముస్లింలు చెబుతున్నారు. ఇరువర్గాల మధ్య వివాదం తారస్థాయికి వెళ్ళింది. భీమవరం నుంచి తాడేపల్లిగూడెం వెళ్ళే రహదారిలో రహదారిని చేర్చి గరగపర్రు గ్రామానికి నాలుగు ఎకరాల 58 సెంట్ల శ్మశాన వాటిక ఉంది. దీనిలోనే ఇరిగేషన్, ఆర్అండ్‌బీ పోరంబోకు ఉంది. ఒకటిన్నర ఎకరాలు సబ్ డివిజన్ చేసి కొన్ని సంవత్సరాల క్రితం కొంతమంది లబ్ధిదారులకు ఇళ్లస్థలాలుగా ఇచ్చారు. అక్కడే ఆ రహదారిని చేర్చి కొంత మంది స్థలాన్ని ఆక్రమించి సుమారు 30 సంవత్సరాలుగా ఇళ్ళు కట్టుకుని నివసిస్తున్నారు. అయితే దళితులకు చెందిన శ్మశాన వాటికకు వెళ్ళే రహదారి కొంత మేర పాడవటంతో ఆర్అండ్‌బీ రహదారిని చేర్చి రెండుమూడు చోట్ల ఖాళీస్థలాలు ఉన్నాయి. ఈ స్థలాలు తమవేనంటూ శ్మశానానికి వెళ్ళేందుకు దారి వేసుకుంటామంటూ దళితులు బుధవారం ఉదయం ఎక్స్ కవేటర్లు తీసుకొచ్చి దారి వేసేందుకు పూనుకున్నారు. అక్కడ ఉంటున్న ముస్లింలు ఈ స్థలాన్ని మసీదు కోసం వినియోగించుకుంటున్నామని ఇలా దౌర్జన్యం చేయడం మంచిపద్ధతి కాదంటూ వారు కూడా రోడ్డుపై బైఠాయించారు. దీంతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. తాడేపల్లిగూడెం వెళ్ళే రహదారిలో కొంతసేపు ట్రాఫిక్ జామ్ అయింది. ఇది తెలుసుకున్న రూరల్ సీఐ బీ.శ్రీనివాసరావు, టౌన్ సీఐ కాళీచరణ్, ఆర్ఐ రాఘవరాజు, పంచాయతీ, రెవెన్యూ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని ఇరువర్గాలతో మాట్లాడారు. అయినా సమస్య కొలిక్కి రాకపోవడంతో ఇరుపక్షాల పెద్దలతో గ్రామ పంచాయతీలో సమావేశం ఏర్పాటు చేశారు. అయితే ఈ సమావేశంలో దళితులు స్థలాన్ని సర్వే చేసి తమ స్థలాన్ని తమకు అప్పజెప్పాలని కోరారు. అదేవిధంగా ముస్లింలు సైతం తామంతా ఇక్కడ అన్నదమ్ములుగా ఉంటున్నామని మసీదులో ప్రార్థనలు జరుపుకుంటున్నామని ఆ స్థలం తమదేనంటూ వాదించారు. దీంతో అధికారులు కలగజేసుకుని సర్వే చేపడతామని చెప్పడంతో గొడవ ప్రస్తుతానికి సద్దుమనిగింది.

48 ఆవుదూడలు స్వాధీనం

పెదపాడు, అక్టోబరు 2: జాతీయ రహదారిపై పెదపాడు మండలం కలపర్రు టోల్‌గేట్ సమీపంలో తనిఖీలు నిర్వహించి అక్రమంగా వ్యానులో తుని నుంచి చిలకలూరిపేటకు తరలిస్తున్న 48 ఆవుదూడలను స్వాధీనం చేసుకున్నట్లు పెదపాడు ఎస్సై కట్టా సతీష్ తెలిపారు. ఆవుదూడలను గోసంరక్షణ కేంద్రానికి అప్పగించి పెదపాడు పోలీసులు కేసు నమోదు చేశారు.

వసతి గృహాలను పరిశీలించిన కలెక్టర్


కొవ్వలి వసతిగృహం పరిశీలిస్తున్న కలెక్టర్

దెందులూరు, అక్టోబరు 2: కొవ్వలి గాంధీనగర్ సాంఘిక సంక్షేమ సమీకృత బాలుర వసతి గృహాన్ని కలెక్టర్ కె.వెట్రిసెల్వి బుధవారం తనిఖీ చేశారు. వసతిగృహం వద్ద డ్రైనేజీ సమస్య పరిష్కారంపై ఆరా తీశారు. వసతిగృహంలో తలుపులు, కిటికీల మరమ్మతులకు అంచనా రూపొందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పూర్తిస్థాయిలో పనులు పూర్తి చేయాలని సోసల్ వెల్ఫేర్ జేడీ జయప్రకాష్‌ను కలెక్టర్ ఆదేశించారు. ఆర్డీవో అచ్యుత్ అంబరీష్, తహసీల్దార్ సుమతి ఉన్నారు.

● ఏలూరు రూరల్: అమీనాపేట సాంఘిక సంక్షేమ వసతిగృహ సముదాయంలో బాలికల వసతిగృహాన్ని కలెక్టర్ పరిశీలించారు. డ్రైన్‌లో పూడిక తీయించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. బీసీ హాస్టల్ -2లో మరమ్మతుల అంచనాలపై పంచాయతీరాజ్ ఇంజినీర్లతో సమీక్షించారు. బీసీ బాలికల కళాశాల విద్యార్థుల వసతిగృహాన్ని వేరొక భవనంలోకి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమశాఖ అధికారిని ఆదేశించారు. జేడీ జయప్రకాష్, మున్సిపల్ కమిషనర్ భానుప్రతాప్, ఆర్‌వీ నాగరాణి, కె.పద్మావతి, తహసీల్దార్ ఎంవీ.శేషగిరి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు సన్నద్ధం కావాలి : జేసీ

ఉంగుటూరు, అక్టోబరు 2: జిల్లాలో ధాన్యం కొనుగోలుకు సిబ్బంది సన్నద్ధం కావాలని జేసీ ధాత్రిరెడ్డి సూచించారు. మండలంలోని బాదంపూడి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆమె పరిశీలించారు. రావులపర్రు రైస్‌మిల్లు పనితీరు, ధాన్యం దిగుబడికి సంబంధించి వరి కోతలపై వివరాలడిగి తెలుసుకున్నారు. కోతల సమయంతో పాటు కొనుగోలు కేంద్రాలను ఎప్పుడు ఏర్పాటు చేయాలనే అంశంపై వ్యవసాయ శాఖ అధికారులను, రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. రైతులు టోల్ ఫీజుపై హైవే అధికారులతో మాట్లాడుతామన్నారు. ఆమె వెంట జిల్లా వ్యవసాయాధికారి షేక్ హబీబ్ భాషా, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలక్ష్మి, సుబ్బరాజు, ఆర్డీవో అంబరీష్, భీమడోలు ఏడీఏ ఉషా రాజకుమారి, తహసీల్దార్ బొడ్డేపల్లి దుర్గా ప్రసాద్, ఏవో ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు ప్రతి విద్యార్థి జీవితంలో భాగం కావాలి


పోటీలను ప్రారంభిస్తున్న డీవీఈవో

పెదవేగి, అక్టోబరు 2: క్రీడలు ప్రతి విద్యార్థి జీవితంలో ఒక భాగం కావాలని డీవీఈవో ఎం.ప్రభాకరరావు అన్నారు. పెదవేగిలోని ఏపీ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో 19 ఏళ్ల విభాగం రాష్ట్రస్థాయి క్రీడాపోటీలను డీవీఈవో ప్రభాకరరావు బుధవారం ప్రారంభించారు. విజయం సాధించాలనే లక్ష్యంతో ప్రతి క్రీడాకారుడు బరిలో దిగుతారని, కానీ ఒక్కరే విజేతగా నిలుస్తారన్నారు. భవిష్యత్‌పై ఆశతో ముందుకెళ్లాలని, అప్పుడే తిరిగి విజయం సొంతమవుతుందని ఆయన సూచించారు. గెలుపోటములను సమానంగా స్వీకరించిన నాడు ఆ క్రీడాకారుడు భవిష్యత్ క్రీడాకారుడుగా మారుతాడని ఆయన వివరించారు. ఎస్‌జీఎఫ్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.జయరాజు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో జరిగే ఈ క్రీడాపోటీలకు అన్ని జిల్లాల నుంచి 420 మంది క్రీడాకారులు హాజరయ్యారన్నారు. మూడురోజులపాటు పోటీలు నిర్వహించి, ప్రతిభావంతులైన 16మందితో రాష్ట్రజట్టును ఎంపిక చేస్తామని ఆయన తెలిపారు. విద్యాలయం ప్రిన్సిపాల్ ఎం.వెంకటేశ్వరరావు, కె.వెంకటేశ్వరరావు, పి.సుబ్బారావు, వివిధ జిల్లాల నుంచి పీడీలు, పీఈటీలు హాజరయ్యారు.

రెడ్‌క్రాస్ ఆవరణలో పరిశుభ్రత కార్యక్రమాలు


రెడ్‌క్రాస్ ఆవరణ పరిశుభ్రం చేస్తున్న చైర్మన్

ఏలూరు క్రైం, అక్టోబరు 2: సత్యం, అహింస మార్గాల్లో స్వాతంత్ర్యం తీసుకువచ్చిన గొప్ప యోధుడు మహాత్మాగాంధీ అని రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ బీవీకృష్ణారెడ్డి అన్నారు. గాంధీజీ జయంతిని పురస్కరించుకుని ఏలూరు ప్రభుత్వాసుపత్రి ఆవరణలో బుధవారం స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఆవరణలో శ్రమదానంతో శుభ్రం చేశారు. రెడ్‌క్రాస్ కార్యదర్శి కెబి సీతారామ్, డాక్టర్ ఆర్ఎస్ఆర్‌కె వరప్రసాదరావు, రెడ్‌క్రాస్ కమిటీ సభ్యులు ఆర్ఎన్ఆర్ బుజ్జి, పాలడుగు వెంకటేశ్వరరావు, కడియాల కృష్ణారావు, జి చిరంజీవిరావు, పిఆర్వో కెవి రమణ, ఎఎస్ఎం, విద్యార్థులు, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

● ఏలూరు క్రైం: అల్లూరి సీతారామరాజు స్టేడియం సమీపంలో మెర్సి చిల్డ్రన్ హోమ్ ఇనిస్టిట్యూట్‌లో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని ఐసీడీఎస్ అధికారులు బుధవారం నిర్వహించారు. జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల సంరక్షణ అధికారి సీహెచ్ సూర్యచక్రవేణి, జిల్లా ప్రొబేషన్ అధికారి దుర్గా ప్రసాద్, అధికారులు, సిబ్బంది ఆటస్థలం, మరుగుదొడ్లు, పిల్లలు ఉండే రూమ్‌లను శుభ్రపరిచారు. వన్‌స్టాప్ సెంటర్ అడ్మిన్ సిహెచ్ నిర్మల, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటక్షన్ సిబ్బంది శ్రీకాంత్, రాజేష్, రాజ్‌కుమార్, చైల్డ్ హెల్ప్‌లైన్ సిబ్బంది ధనలక్ష్మి, రాజు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం


ఎంఈవోలను సత్కరిస్తున్న అపుస్మా ప్రతినిధులు

ఏలూరు రూరల్, అక్టోబరు 2: సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. సత్రంపాడులో అపుస్మా జిల్లా ఉపాధ్యాయ పురస్కార వేడుకలు బుధవారం నిర్వహించారు. ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థలపై గత ప్రభుత్వం మాదిరి వేధింపులు ఉండవన్నారు. అపుస్మా జిల్లా అధ్యక్షుడు ఎం.శివకుమార్ ఆధ్వర్యంలో 147 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శర్మ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నైతిక బాధ్యత అన్నారు. రీజనల్ అధ్యక్షుడు జేఎస్పీ బాలాజీ, జి.బుల్లబ్బాయ్, ఎంఎస్ శ్రీకాంత్, ఎన్ఆర్‌కెపి ప్రసాద్, కె.రామకృష్ణ, కె.వెంకటేశ్వరరావు, రాజ్‌కుమార్ తదితరులు మాట్లాడారు. ఏలూరు డీవైఈవో ఏ.రవిప్రకాష్, ఆర్.రంగయ్యను ఘనంగా సత్కరించారు. పరియాల విజయలక్ష్మి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

బాలుడి వైద్య ఖర్చులకు సీఎం నిధి నుంచి రూ.10 లక్షలు


రూ.10 లక్షల చెక్ అందిస్తున్న ఎమ్మెల్యే

ద్వారకాతిరుమల, అక్టోబరు 2: మండలంలోని కొమ్మరకు చెందిన బాలుడు మానూరి ప్రశాంత్ ఎనిమిక్ వ్యాధితో బాధపడుతున్నాడు. వైద్య ఖర్చులకు సీఎం సహాయ నిధి నుంచి రూ.10 లక్షలు మంజూరు కావడంతో ఎమ్మెల్యే వెంకట్రాజు బుధవారం చెక్ అందజేశారు. 11 ఏళ్ల బాలుడికి వైద్యం నిమిత్తం రూ.24 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పారు. అప్పటి ప్రభుత్వం రూ.14 లక్షలు మాత్రమే మంజూరు చేసింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంకటరాజు చొరవ తీసుకుని అత్యవసరంగా రూ.10 లక్షలు మంజూరు చేయించి బాలుడు తండ్రి ప్రసాద్‌కు అందజేశారు. లంకా సత్తిపండు, దేవరపల్లి రాయుడుబాబు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి

టి.నరసాపురం, అక్టోబరు 2: ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మాజీ జడ్పీటీసీ నల్లూరి వెంకట చలపతిరావు అన్నారు. రాజుపోతేపల్లి పంచాయతీ వద్ద బుధవారం గ్రామసభ నిర్వహించారు. ప్రజల సమస్య తమ దృష్టికి తీసుకువస్తే నాయకులు, అధికారులు సమన్వయంతో పరిష్కరిస్తారన్నారు. గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డు వద్ద స్వచ్ఛతా హీ సేవా

జంగారెడ్డిగూడెం, సెప్టెంబరు 2: స్థానిక మార్కెట్ యార్డు వద్ద గాంధీ జయంతి సందర్భంగా బుధవారం వేలం కేంద్రం -1 వేలం నిర్వహణాధికారి బి.శ్రీహరి ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. మార్కెట్ యార్డు పరిసరాలను పరిశుభ్రం చేశారు. అనంతరం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పొగాకు రైతులు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అంధ ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమావేశం

ఏలూరు అర్బన్, అక్టోబరు 2: జాతీయ అంధుల సమాఖ్య (ఎన్ఎఫ్‌బీ) జిల్లా కార్యవర్గ సమావేశం బుధవారం యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగింది. సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ ఆధారిత గుర్తింపు హాజరు నుంచి అంధ ఉపాధ్యాయులకు మినహాయింపునివ్వాలని డిమాండ్ చేశారు. బదిలీల నుంచి అంధ ఉపాధ్యాయులకు వున్న మినహాయింపులను కొనసాగించాలని కోరారు. తొలుత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. సంఘ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు డి.సురేష్‌బాబు, మాగంటి జగదీష్, కృష్ణాజిల్లాశాఖ అధ్యక్షుడు హసీన్, జిల్లాలోని అంధ ఉపాధ్యాయులు, ఉద్యోగులు సమావేశంలో పాల్గొన్నారు.


ఏలూరులో గాంధీ చిత్రపటం వద్ద ఎమ్మెల్యే నివాళి


ధర్మాజీగూడెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోషన్‌కుమార్


భీమడోలులో గాంధీ విగ్రహం వద్ద గన్ని, నేతల నివాళి


పోలవరంలో మాట్లాడుతున్న బొరగం శ్రీనివాస్

మహాత్ముని అడుగుజాడల్లో..

గాంధీ జయంతి కార్యక్రమాల్లో ఘన నివాళి


జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ కిశోర్ నివాళి

ఏలూరు రూరల్, అక్టోబరు 2: జాతిపిత మహాత్మగాంధీ ఆశయాలకు అనుగుణంగా అడుగులు వేద్దామని కలెక్టర్ వెట్రిసెల్వి అన్నారు. బుధవారం మహాత్మగాంధీ జయంతి, దివంగత మాజీ ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతిని పురస్కరించుకుని కలెక్టరేట్ ఆవరణలోని గాంధీ విగ్రహానికి కలెక్టర్ వెట్రిసెల్వి, జడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ, జేసీ పి.ధాత్రిరెడ్డి, డీఆర్వో పుష్పమణి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ, లాల్‌బహదూర్‌శాస్త్రి చిత్రపటాలకు అంజలి ఘటించారు. డీఆర్‌డీఏ పీడీ ఆర్.విజయ్‌రాజు, ఐసీడీఎస్ పీడీ కె.పద్మావతి, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు శ్రీలక్ష్మి, ఇతరశాఖల అధికారులు పాల్గొన్నారు.

● ఏలూరు అర్బన్: నగరంలోని పలు విద్యాసంస్థలు, కార్యాలయాల్లో గాంధీజీ జయంతి నిర్వహించారు. గాంధీజీ సిద్ధాంతాలు అహింస, సత్యం గురించి వక్తలు కొనియాడారు. ఏపీటీఎఫ్-1938 జిల్లాశాఖ ఆధ్వర్యంలో జడ్పీ ఆవరణలో గాంధీజీ విగ్రహానికి జడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, సీఈవో సుబ్బారావు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. లాల్ బహదూర్‌శాస్త్రి జయంతి నిర్వహించారు. సంఘ జిల్లా నాయకులు జి.కృష్ణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రత్నంబాబు, మోహనరావు, దుర్గారావు, శ్రీనివాసరావు, రాజు, వాసు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

● ఏలూరు టూటౌన్: గాంధీజీ మార్గం అనుసరణీయమని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గాంధీ జయంతి నిర్వహించారు. మహాత్మగాంధీ చిత్రపటానికి ఎమ్మెల్యే చంటి, మేయర్ షేక్ నూర్జహాన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. లాల్‌బహదూర్ శాస్త్రి సేవలను కొనియాడారు. సీహెచ్.వెంకటరత్నం, పూజారి నిరం జన్, మంచెం మైబాబు, ఎంఆర్‌డీ బలరామ్, ఎస్ఎంఆర్ పెదబాబు, పాల్గొన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో మేయర్ షేక్ నూర్జహాన్ గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 20 మంది పారిశుధ్య సిబ్బందిని సన్మానించారు. కమిషనర్ ఎ.భానుప్రతాప్, కొండలరావు, కె.శ్రీనివాసరావు, కె.ఉమామహేశ్వరరావు, పి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గాంధీజీ చిత్రపటానికి కార్యదర్శి శేఖర్‌బాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. డిప్యూటీ లైబ్రేరియన్ నారాయణ రావు, అసిస్టెంట్ లైబ్రేరియన్ సందీప్‌కుమార్, బాషా తదితరులు పాల్గొన్నారు. ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ కార్యాలయంలో మహాత్మగాంధీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. బాలు, సీతారామతిలక్, వీ.శ్రీరామ్, వి.ప్రతాప్, ఎన్.రవిచంద్ర పాల్గొన్నారు.

● ఏలూరు రూరల్: బీజేపీ జిల్లా కార్యాలయంలో గాంధీ జయంతి, లాల్‌బహదూర్‌శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షుడు సీహెచ్ విక్రమ్‌కిశోర్, పట్నేని కృష్ణప్రసాద్, నడపన దానబాస్కర్‌రావు, రాంబాబు, మాదం శివ, లక్కోజు ఆచారి పాల్గొన్నారు. వైఎంహెచ్ఏ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడు వై.సోమలింగేశ్వరరావు, కేవీ.సత్యనారాయణ, కేకే.గుప్తా, వేణుగోపాల్ లునాని, మజ్జి కాంతారావు, మోతే శ్రీనివాసరావు, ఆర్.ఎస్.ఆర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఇరిగేషన్ డివిజన్ కార్యాలయంలో ఇరిగేషన్, ఎన్జీవోస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్, డివిజన్ సిబ్బంది పాల్గొన్నారు.

● ఉంగుటూరు: మహాత్ముడి విగ్రహానికి ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలను సత్కరించారు. సర్పంచ్ బండారు సింధు, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, కొండ్రెడ్డి సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీవో గంజి రాజ్ మనోజ్ పాల్గొన్నారు.

● పోలవరం: మహాత్మాగాంధీ ఆశయాలను మార్గాలను ప్రతి ఒక్కరూ పాటించాలని ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు అన్నారు. పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న గాంధీజీ, పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కచేరి వద్ద జైళ్లశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోలు బంక్‌లో ఖైదీలు గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పంచాయతీ కార్యాలయాల్లో గాంధీజీ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. బొడ్డు కృష్ణ, కుంచే దొరబాబు, కొణతాల ప్రసాద్, గునపర్తి చిన్ని, కామిశెట్టి నాగరాజు, డోకల నాగేశ్వరరావు, పాదం ప్రసాద్, పోతుల శ్రీను, మంగిన కొండ, తదితరులు పాల్గొన్నారు.

● లింగపాలెం: ధర్మాజిగూడెం మహాత్మగాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని ఇందిరమ్మకాలనీలో గ్రామస్తులతో సమావేశమయ్యారు. గ్రామంలో సమస్యలు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో కె.వాణి, సర్పంచ్ పుత్తూరి మౌనిక, గరిమెళ్ళ చలపతిరావు, గారపాటి బుజ్జియ్య, వేంపాటి ప్రసాద్, మొరంపూడి ప్రసాద్,మొరంపూడి మల్లికార్జునరావు, వెంకటేశ్వరరావు, వలీ, కుర్రా సుబ్రహ్మణ్యేశ్వర వరప్రసాద్ పాల్గొన్నారు.

● భీమడోలు: గుండుగొలను, పూళ్ళ, భీమడోలు, తదితర గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో గాంధీజీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. భీమడోలు గాంధీబొమ్మ సెంటర్‌లో జరిపిన వేడుకల్లో టీడీపీ జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పుప్పాల హరీష్, పెద్దిరాజు, కొండబాబు తదితరులు పాల్గొన్నారు. బీజేపీ కార్యాలయంలో మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రవీణ్‌కుమార్ పటేల్, వెజ్జు ధర్మారావు తదితరులు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పద్మావతి దేవి గాంధీజీకి నివాళులర్పించారు. పోలసానపల్లి, భీమడోలు గ్రామాల్లో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సర్పంచ్ షేక్ హసీనీబేగమ్, నాయకులు పాల్గొన్నారు.

● ఏలూరు క్రైం: జిల్లా పోలీస్ కార్యాలయంలో గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు ఎస్పీ కేపీఎస్.కిశోర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రతి ఒక్కరు శాంతియుతంగా నడుచుకోవాలని, ప్రతి ఒక్కరి జీవితంలో సత్యం ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ ఎస్ఎస్ఎస్ శేఖర్, ఏఆర్ ఆర్ఐ పవన్ కుమార్, పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

● కామవరపుకోట: గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి ఘనంగా నిర్వహించారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలను జరిపారు. అ ధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

● కుక్కునూరు: మండల కేంద్రంలో అధికారులు, ప్రజాప్రతినిధులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో వక్తలు మాట్లాడుతూ గాంధీ అహింసామార్గం ఎందరికో స్ఫూర్తినిచ్చిందన్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులను సన్మానించారు. సర్పంచ్ రావు మీన, ఉపసర్పంచ్ పిచ్చుకరాజు, టీడీపీ మండల అధ్యక్షుడు ములిశెట్టి నాగేశ్వరరావు, కోటగిరి సత్యనారాయణ, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు యుగంధర్, అధికారులు పాల్గొన్నారు.

● పెదవేగి: పారిశుధ్య నిర్వహణ ప్రధానమని, అప్పుడే ప్రజల ఆరోగ్య సంరక్షణ సాధ్యపడుతుందని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, మండల ప్రత్యేకాధికారి భాస్కర్ కె.భాస్కర్ అన్నారు. గ్రామ సచివాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గాంధీజయంతి సందర్భంగా అన్ని గ్రామాల్లో సభలు నిర్వహించి అభివృద్ధిపై సమీక్షించామన్నారు.


జడ్పీ కార్యాలయ ఆవరణలో జడ్పీ చైర్‌పర్సన్, తదితరుల నివాళి

సర్పంచ్ తాతా శ్రీరామ్మూర్తి, ఎంపీడీవో పి.శ్రీనివాస్, కార్యదర్శి ప్రసాద్, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

● టి.నరసాపురం: మండలంలోని కేతవరం, మక్కినవారిగూడెం, బొర్రంపాలెం, టి.నరసాపురం తదితర గ్రామాల్లో గాంధీజీ జయంతి నిర్వహించారు. కేతవరంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ జయవరపు శ్రీరామూర్తి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వంటిపల్లి సుబ్రమణ్యం, లింగారెడ్డి శ్రీను, వెలిది నాగబాబు, గంగాధరరావు, మక్కినవారిగూడెంలో సర్పంచ్ మెతుకుమల్లి గోపాలరావు, దామిశెట్టి కేశవరావు పాల్గొన్నారు.

● జీలుగుమిల్లి: గాంధీజీ ఆశయాలు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచాయని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు చిత్తపూడి పవన్ అన్నారు. జీలుగుమిల్లి బస్‌షెల్టర్ వద్ద గాంధీజీ పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కోరుకొండ సూరిబాబు, కక్కిరాల చక్రధర్‌రావు, వబిలిశెట్టి రవి, చిట్టూరి సూరిబాబు, కోరుకొండ చిన్ని ఉన్నారు.

● బుట్టాయగూడెం: గాంధీ మహాత్ముని ఆశయాలు యువతకు మార్గదర్శకాలని డీఎస్పీ వెంకటేశ్వరరావు అన్నారు. కేఆర్.పురం ఐటీడీఏ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొని పరిసరాలను శుభ్రం చేశారు. ఏపీవో పీవీఎస్.నాయుడు, మేనేజర్ ప్రకాశ్, డీవైఈవో నీలయ్య, ఏఎంవో శిరమయ్య తదితరులు పాల్గొన్నారు. నూతిరామన్నపాలెంల మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బుట్టాయగూడెంలో కాంగ్రెస్ నాయకులు జి.మోహనరావు, వెంకటేశ్వరావు, లక్ష్మణరావు, ఏసుపాదం, పైదా పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

● జంగారెడ్డిగూడెం: మున్సిపల్ కార్యాలయంలో గాంధీజీ విగ్రహానికి చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ పారిశుధ్య కార్మికుల ఉత్తమ సేవలను గుర్తించి ఇద్దరికీ ఘనంగా సత్కరించారు. మున్సిపల్ కమిషనర్ జె.నరేంద్రకుమార్, మేనేజరు కె.వెంకటరమణ, ఏఈ సంధ్యారాణి, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు ముప్పిడి అంజి, కంచర్ల వాసవీరత్నం, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు రావూరి కృష్ణ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాల యంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తూటిగుంట రాము, పరిమి సత్తిపండు, పెనుమర్తి రామకుమార్, నంబూరి రామచంద్రరాజు, బొబ్బర రాజ్‌పాల్ కుమార్, రాజాన సత్యనారాయణ, చిట్రోజు తాతాజీ, చేను ప్రసాద్, శ్రీదేవి, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు. వైసీపీ, కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో జరిగిన కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, ఎంపీపీ కొడమ జ్యోతి, జడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, మద్దాల ప్రసాద్, కొల్లి రామసూరి రెడ్డి, బొడ్డు వాసు, కొప్పుల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

● చింతలపూడి: మున్సిపల్ కార్యాలయంలో గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు కమిషనర్ పావని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏరియా ఆసుపత్రి వద్ద గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. మాజీ సర్పంచ్ చిట్లూరి ధర్మరాజు, కొత్తపూడి శేషగిరిరావు, శ్రీనివాసరావు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కె.ప్రసాద్, అడపా శ్రీనివాసరావు, కాంగ్రెస్ కార్యాలయంలో విస్సంపల్లి సుందరరావు, కె.కృష్ణమూర్తి, మన్నే వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. సబ్ జైల్లో న్యాయాధికారి సి.మధుబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జైలు సూపరిండెంటెంట్ ఎస్.కృపానందం, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఈ పంట నమోదు పరిశీలన

నిడమర్రు, అక్టోబరు 2: నిడమర్రు మండల ప్రత్యేక అధికారి జిల్లా వ్యవసాయాధికారి షేక్ హబీబ్ భాషా బుధవారం నాడు నిడమర్రు మండలంలో ఈ పంట నమోదుపై సూపర్‌చెక్ చేసారు.ఛానమిల్లి, బావాయిపాలెం గ్రామాలను సందర్శించారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి జి.గీతాదేవి,వి.ఆర్.వో,సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు సమస్య పరిష్కరించిన అధికారులు

పోలవరం, అక్టోబరు 2: బెస్తావీది రోడ్డు సమస్య బుధవారం పరిష్కారమైంది. పంచాయతీ అధికారులు డ్రైనేజీలో పాత తూరలు యంత్రాలతో తీయించి వాటి స్థానే కొత్త తూరలు ఏర్పాటు చేసి రెండు రోడ్డు మార్గాలను కలిపి కాంక్రీటు పనులు చేసి రోడ్డు మార్గం సుగమం చేశారు. ఉప సర్పంచ్ కోరశిక శ్రీనివాస్ పనులను పర్యవేక్షించారు. రోడ్డు దాటడంలో వృద్ధులు, పిల్లలకు మార్గం సుగమం అయింది.

ద్వారకాతిరుమల క్షేత్ర సిబ్బందికి ఉచిత వైద్య సేవలు

ద్వారకాతిరుమల, అక్టోబరు 2: శ్రీవారి హరిణి కల్యాణమండప ఆవరణలో బుధవారం ఆంధ్ర ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. దేవాలయ ఉద్యోగులు సుమారు 400 మందికి వైద్యులు ఉచిత వైద్య పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేశారు. షుగర్, బీపీ, ఈసీజీ, ఎకో వంటి టెస్టులను ఉచితంగా చేశారు. ఈఈ భాస్కర్, డిప్యూటీ ఈవో బాబూ రాబు, డాక్టర్ రమేష్, డాక్టర్ స్వరూపారెడ్డి, దేవస్థానం వైద్యులు రాజేంద్రప్రసాద్, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన వైసీపీ సర్పంచ్

ద్వారకాతిరుమల, అక్టోబరు 2: మండంలోని బుట్టాయిగూడెం సర్పంచ్ కేతా సుబ్రహ్మణ్యం బుధవారం టీడీపీలో చేరారు. నల్లజర్లలోని పార్టీ కార్యాలయానికి వెళ్లి ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజును కలిశారు. అనంతరం ఆయన తన అనుచరులతో కలసి పార్టీ మండలాధ్యక్షుడు లంకా సత్యనారాయణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

ముగిసిన శ్రీనివాస వైభవోత్సవం


శ్రీవారి నగర సంకీర్తన చేస్తున్న నాయకులు


ఏలూరు రూరల్, అక్టోబరు 2: సనాతన ధర్మ పరిరక్షణ, లోకకల్యాణార్థం పవన్‌కల్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా జనసేన నాయకులు నారాశేషు తలపెట్టిన ఏడుకొండల వెంకటేశ్వరస్వామికి ఏడు రోజులు శ్రీనివాస వైభవోత్సవాలను నిర్వహిస్తున్నారు. బుధవారం శ్రీదేవి భూదేవి సమేత స్వామివారి ఊరేగింపు, అనంతరం పవిత్ర నామజపంతో నగర సంకీర్తన జరిగింది. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఇళ్ళా శ్రీనివాస్, కావూరి వాణిశ్రీ, బండి రామకృష్ణ, సాగర్ తదితరులు పాల్గొన్నారు.


పవన్ కల్యాణ్‌కు మద్దతుగా పాదయాత్ర


బుట్టాయగూడెం, అక్టోబరు 2: పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్ష ముగియడంతో బుధవారం బుట్టాయగూడెం నుంచి జంగారెడ్డిగూడెం వేంకటేశ్వరస్వామి పారిజాతగిరి ఆలయం వరకు కూటమి నేతలు పాదయాత్ర నిర్వహించారు. జనసేన నాయకుడు కరాటం సాయిబాబా మాట్లాడుతూ తిరుపతి లడ్డూను అపవిత్రం చేసినవారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం తప్పిదాలను ప్రజలకు వివరిస్తామని తప్పులు చేసినవారిపై చర్యలు తప్పకుండా ఉంటాయన్నారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

ఏలూరు టూటౌన్, అక్టోబరు 2: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. బుధవారం జరిగిన కార్మికుల సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మికులకు మెడికల్ లీవు బిల్లులు, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలన్నారు. అవుట్‌సోర్సింగ్ కార్మికులకు బకాయి ఉన్న హెల్త్ అలవెన్సులు చెల్లించాలని అన్నారు. వై.దుర్గారావు, శివకుమార్ పాల్గొన్నారు.






ఏలూరులో యూటీఎఫ్ నాయకుల సత్యాగ్రహ దీక్ష, ముందూరులో గాంధీజీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు, బుట్టాయగూడెంలో నిర్వాసితుల వినతిపత్రాలు

గాంధీ విగ్రహం వద్ద యూటీఎఫ్ సత్యాగ్రహ దీక్ష

ఏలూరు అర్బన్, అక్టోబరు 2: మున్సిపల్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ యూటీఎఫ్ నగరశాఖ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో గాంధీ విగ్రహం వద్ద ఉపాధ్యాయులు బుధవారం సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. నగర శాఖ అధ్యక్ష, కార్యదర్శులు షేక్‌పర్వీన్ బేగం, జె.రాజారావు మాట్లాడుతూ మున్సిపల్ హైస్కూళ్ళలో తగినంత మంది సబ్జెక్టు టీచర్లను నియమించేందుకు వీలుగా ఎస్జీటీ, పండిట్, పీఈటీ పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన స్కూల్ అసిస్టెంట్లకు హెచ్‌ఎంలుగా పదోన్నతులు కల్పించాలని కోరారు. జీపీఎఫ్ ఖాతాలను తెరవాలన్నారు. బోధనేతర సిబ్బందిని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. సంఘ నాయకులు శివశంకరరావు, సుభాషిణి, షేక్‌ముస్తఫాఅలీ, రవికుమార్, దుర్గాభవాని, సుదారాణి తదితరులు పాల్గొన్నారు.

బాపూజీ.. బీజేపీకి మంచి బుద్ధిని ఇవ్వండి

పెదవేగి: విదేశీయుల కబంధ హస్తాలనుంచి దేశాన్ని కాపాడిన మహాత్మా.. ఇప్పుడు స్వదేశంలోని స్వార్థపర శక్తులనుంచి ప్రజలకు రక్షణ కల్పించే బాధ్యతను కూడా తీసుకో బాపూజీ అంటూ కాంగ్రెస్ పార్టీ దెందులూరు నియోజకవర్గ కన్వీనర్ ఆలపాటి నరసింహమూర్తి గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ముండూరులో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ తీసుకుంటున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పార్టీ అధిష్ఠానం పిలుపుమేరకు అన్నిచోట్లా గాంధీజీ విగ్రహాలకు వినతిపత్రాలు అందించినట్లు ఆయన చెప్పారు. ప్రభుత్వ సంస్థలన్నింటిని ప్రైవేటుపరం చేస్తూ దేశాన్ని మరోసారి బానిసత్వంవైపు మళ్లించే కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. గెడ్డం రాజారావు, కొరపాటి ఆదియ్య, కలతోటి కిశోర్, జాలాది సుధీర్, చిలకలపూడి రమేష్ పాల్గొన్నారు.

నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

బుట్టాయగూడెం: పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు స్వచ్ఛమైన మంచి నీటిని అందించాలని, వివాదాలులేని భూమిని కేటాయించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం ఆవరణలోని గాంధీ విగ్రహానికి ములగలగూడెం (పెద్దూరు) పునరావాస కాలనీ నిర్వాసితులు వినతిపత్రం అందజేశారు. డీటీ పాయం రమేష్, ఈవోపీఆర్డీ ఎం.శ్రీహరికి వినతిపత్రాన్ని అందజేశారు. ఏపీ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ పోలవరం మండలం కొండ్రుకోట పంచాయతీ ములగలగూడెం(పెద్దూరు) గిరిజన నిర్వాసితులను బుట్టాయగూడెం మండలంలోని రెడ్డిగణపవరం పంచాయతీ వెలుతురువారిగూడెం వద్ద కాలనీకి 2011లో తరలించినట్లు తెలిపారు. అప్పటి నుంచి మంచినీరు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. 45 ఎకరాల భూమి వివాదాల్లో ఉందని, గిరిజనులు నిర్వాసితుల మధ్య విబేధాలు సరికాదన్నారు. నిర్వాసిత కాలనీకి శ్మశాన వాటిక స్థలం లేదన్నారు. అధికారులు స్పందించకుంటే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కారం భాస్కర్, పోలోజు నాగేశ్వరావు, ఎస్.విజయరత్నకుమారి, పి.రామారావు, పి.సంకురుదొర, ఎం.శారమ్మ, బి.దేవరాజు, ఎం.పండమ్మ, రాధ, గంగాభవానీ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీకి ఆదాయం వస్తుందని అజెండాలో లే అవుట్

మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి



జంగారెడ్డిగూడెం, అక్టోబరు 2: మున్సిపాలిటీకి రూ.3.40 కోట్ల ఆదాయం వస్తుందనే ఉద్దేశంతోనే పట్టణంలోని 359 సర్వే నెంబర్‌లో వేసిన లే అవుట్ అంశాన్ని మున్సిపల్ సమావేశపు అజెండాలో పొందుపరచామని మున్సిపల్ ఛైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ 2006లోనే అప్పటి గ్రామ పంచాయితీ 359 సర్వే నెంబర్‌లో లే అవుట్‌కు అనుమతులు ఇచ్చారన్నారు. తర్వాత మున్సిపాలిటీగా ఏర్పడిన తరువాత అనుమతులు నిలిపివేశారన్నారు. 14 శాతం చార్జీలు కట్టించుకుని అనుమతులు ఇప్పించాలని ప్రజలు తనకు చేసిన విజ్ఞప్తి మేరకు మున్సిపాలిటీకి ఆదాయం వస్తుందని తీర్మానం కోసం అజెండాలో పొందుపరిచామన్నారు. మార్చి 14న డీటీసీపీ వారిచ్చిన సూచనలు, ఆదేశాలతో వచ్చిన నివేదికను అప్పటి మున్సిపల్ అధికారులు తన దృష్టికి తీసుకురాలేదన్నారు. తన దృష్టికి రానందువల్లనే లే అవుట్ విషయాన్ని కౌన్సిల్ అజెండాలో తీర్మానం కొరకు పెట్టడం జరిగిందని ఆమె వివరించారు.

చిత్రలేఖనంలో జడ్పీ హైస్కూల్ విద్యార్థికి బహుమతి

ఏలూరు అర్బన్, అక్టోబరు 2: స్కూలు విద్యార్థులకు జిల్లాస్థాయిలో నిర్వహించిన 'స్వచ్ఛతా హీ సేవ' చిత్రలేఖనం పోటీలో శనివారపుపేట జడ్పీ హైస్కూలు 8వ తరగతి విద్యార్థి సీహెచ్.యతికొరెమి ద్వితీయ బహుమతి గెలుచుకున్నాడని హెచ్‌ఎం ప్రకాశరావు తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో విజేతకు కలెక్టర్ వెట్రిసెల్వి, ఎమ్మెల్యే బడేటి చంటి, మేయర్ షేక్‌నూర్జహాన్ తదితరులు బహుమతి అందజేశారు.

అర్హులైన చర్మకారులకు పింఛన్లు

ఏలూరు టూటౌన్, అక్టోబరు 2: అర్హులైన డప్పు కళాకారులు, చర్మకారులు ప్రభుత్వం ఇచ్చే పింఛన్లను అందిపుచ్చుకోవాలని రాష్ట్ర చర్మకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ పొలిమేర హరికృష్ణ అన్నారు. కులం, ఆదాయం, వృతిపరమైన ఫోటోతో సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

దివ్యాంగులకు దాతల చేయూత

భీమడోలు, అక్టోబరు 2: దివ్యాంగుల అభివృద్ధికి కృషి చేస్తున్న దాతల వితరణ గొప్పదని పలువురు వక్తలు కొనియాడారు. బుధవారం భీమడోలు మండలం గుండుగొలను గ్రామంలో శ్రీ విఘ్నేశ్వర దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో 60 మంది దివ్యాంగులకు సన్నబియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. దాతలు ఈమన సుబ్బారావు, మీనా కుమారి, ఈమన చిన్నారావు, నాగమణి, కాశీవిశ్వనాధరాజు సత్కరించారు.

అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు : డీఎస్పీ

లింగపాలెం, అక్టోబర్ 2: అటవీభూములను ఆక్రమిస్తే కఠినచర్యలు తీసుకుంటామని డీఎస్పీ రవిచంద్ర అన్నారు. కలరాయునిగూడెంలో అటవీ శాఖ భూములను ఆక్రమించి దున్నుతున్నారని సమాచారం అందడంతో వెళ్లిన అటవీ సిబ్బందిపై దాడిచేసి తీవ్రంగా గాయపరిచినట్లు ఆయన తెలిపారు. మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకున్న ఈ ఘటనపై సిబ్బంది పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సీఐ రవీంద్ర, ధర్మాజిగూడెం ఎస్సై వెంకన్న అటవీశాఖ సిబ్బందికి రక్షణ కల్పించి ధర్మాజిగూడెం పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చారు. బుధవారం ధర్మాజిగూడెం వచ్చిన డీఎస్పీ రవీంద్ర, అటవీశాఖ సిబ్బందిపై దాడికిపాల్పడిన పది మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

తండ్రి మందలించాడని.. యువకుడి ఆత్మహత్య

ఏలూరు క్రైం, అక్టోబరు 2: తండ్రి మందలించాడని ఒక యువకుడు పురుగుమందు తాగాడు. ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఏలూరు రూరల్ మండలం ప్రత్తికోళ్ల లంక గ్రామానికి చెందిన సైదు ఉదయ్ కిరణ్ (23)ను తండ్రి బుధవారం రాత్రి మందలించడంతో పురుగుమందు తాగాడు. తీవ్ర అస్వస్థతకు గురైన అతడిని ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం అర్ధరాత్రి మృతి చెందాడు. ఆసుపత్రి వైద్యులు ఎమ్మెల్సీ నమోదు చేసి ఆసుపత్రి అవుట్ పోస్ట్ పోలీసులకు సమాచారం ఇచ్చారు.

నేడు ఘాట్ రోడ్డుకు మంత్రుల శంకుస్థాపన

ఆగిరిపల్లి, అక్టోబరు 2: భక్తుల చిరకాల వాంఛ నేడు కార్యరూపం దాల్చనుంది. ఆగిరిపల్లి శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం దిగువ సన్నిధి నుంచి ఎగువున ఉన్న శ్రీ దుర్గా మల్లికార్జున స్వామి ఆలయం వరకు ఏర్పాటు చేసే ఘాట్‌రోడ్డుకు గురువారం శంకుస్థాపన జరగనుంది. ఉదయం 8.41 గంటలకు మంత్రులు పార్థసారథి, ఆనం రామనారాయణరెడ్డి చేతుల మీదుగా కార్యక్రమం జరుగుతుందని ఆలయ ఈవో డి.సురేష్‌బాబు తెలిపారు.

నేటి నుంచి శ్రీ శ్యామలాంబ ఆలయంలో..

దసరా ఉత్సవాలు ప్రారంభం

కైకలూరు, అక్టోబరు 2: కైకలూరు శ్రీశ్యామలాంబ అమ్మవారి ఆలయంలో శ్రీచండీయాగ మహాసహిత శరన్నవరాత్రి ఉత్సవాలను గురువారం ఉదయం 7 గంటలకు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ప్రారంభిస్తారని ఆలయ అధికారి వీఎస్‌కె శేఖర్ తెలిపారు. గురువారం నుంచి ఈ నెల 13వ తేదీ వరకు ఉత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్టు వివరించారు.

పెద్దింటమ్మ ఆలయంలో..

కొల్లేటికోట శ్రీపెద్దింట్లమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ అధికారి కూచిపూడి శ్రీనివాసు తెలిపారు. ప్రతీరోజు ఉభయదాతల పూజలు నిర్వహిస్తామని భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకోవాలని కోరారు.

దసరా ఉత్సవాలకు 'ఆంధ్రా మైసూర్' సిద్ధం

నూజివీడు టౌన్, అక్టోబరు 2: ఆంధ్రా-మైసూర్‌గా పేరుగాంచిన నూజివీడు దసరా ఉత్సవాలకు సర్వం సిద్ధం అయ్యాయి. ఈ సందర్భంగా ప్రసిద్ధ నూజివీడు కోట మహిషాసుర మర్దిని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అందంగా అలంకరించారు. కాగా గురువారం నుంచి ఆలయంలో శరన్నవరాత్రులను నిర్వహిస్తున్నట్లు దేవదాయ ధర్మదాయశాఖ అధికారులు తెలిపారు.

రేపు కైకలూరులో జాబ్‌మేళా

కైకలూరు, అక్టోబరు 2: ఈ నెల 4వ తేదీన కైకలూరు వైవీఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి ఎ. కృష్ణారెడ్డి తెలిపారు. టెన్త్, ఇంటర్, ఐటీఐ, డిప్లమో, బీటెక్, డిగ్రీ, పీజీ వంటి విద్యార్హతలున్న 18 నుండి 35 ఏళ్ల లోపు వయస్సు గల వారు ఇంటర్వ్యూలకు తమ బయోడేటా, సర్టిఫికెట్ల నకలుతో హాజరుకావాలన్నారు. మరిన్ని వివరాలకు టోల్‌ఫ్రీ నెంబరు 88888 53335, 97013 57315, 99084 60346, 99087 41625 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

ఎన్ఆర్ఐలో రక్త పరీక్షా శిబిరం

ఆగిరిపల్లి, అక్టోబరు 2: ఆగిరిపల్లి ఎన్ఆర్ఐ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో బుధవారం గాంధీ జయంతి, స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా రక్త పరీక్షా శిబిరం నిర్వహించినట్టు కళాశాల చైర్మన్ డాక్టర్ రావి వెంకటరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. నాగభాస్కర్ పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ విజయవాడ జూబ్లీ, ఆంధ్ర హాస్పిటల్స్ విజయవాడ సౌజన్యంతో కార్యక్రమం జరిగిందని, 4, 5 తేదీల్లోను కొనసాగిస్తామని ప్రొఫెసర్ డి.కైలాసరావు ప్రకటించారు.

నేడు వేల్పుచర్లలో ఉచిత వైద్య శిబిరం

ముసునూరు, అక్టోబరు 2: మండలంలోని వేల్పుచర్ల జడ్పీ పాఠశాల ఆవరణలో ప్రభ హాస్పిటల్ వైద్యులతో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్టు సర్పంచ్ పుట్ల మోహనరావు తెలిపారు. బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలతోపాటు అన్ని రకాల వ్యాధులకు చికిత్స అందించి, ఉచితంగా మందులు అందజేస్తారని సర్పంచ్ తెలిపారు. మండల ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ట్రిపుల్ ఐటీలో స్వచ్ఛ భారత్ దివస్

నూజివీడు టౌన్, అక్టోబరు 2: నూజివీడు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లోని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం స్వచ్ఛ భారత్ దివస్ నిర్వహించారు. ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ అమరేంద్ర కుమార్, ఏవో లక్ష్మణరావు కార్యక్రమాన్ని ప్రారంభించి ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో మొక్కలు నాటారు. హెచ్‌వోడీలు సునీల్ భగత్, శ్రావణి పాల్గొన్నారు.

మున్సిపల్ పరిధిలో స్వచ్ఛ సర్వేక్షణ్

నూజివీడు టౌన్, అక్టోబరు 2: నూజివీడు మున్సిపల్ పరిధిలో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులను మున్సిపల్ చైర్‌పర్సన్ రామిశెట్టి త్రివేణి దుర్గా తదితరులు సత్కరించారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీహరిపురం సర్పంచ్‌కు సత్కారం



ముదినేపల్లి, అక్టోబరు 2: శ్రీహరిపురం సర్పంచ్ పరసా విశ్వేశ్వరరావును నేషనల్ సోషల్ జస్టిస్ అండ్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ప్రతినిధులు సన్మానించారు. గాంధీ జయంతి సందర్భంగా బుధవారం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో కమిషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొగ్గవరపు రామకృష్ణ, ఉపాధ్యక్షుడు వత్తుమిల్లి ప్రసాద్, ఏలూరు జిల్లా అధ్యక్షుడు వడ్లాని ఆంజనేయులు తదితరులు విశ్వేశ్వరరావును సత్కరించి గ్రామంలో సామాజిక కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలులో ఆయన చూపుతున్న శ్రద్ధ అభినందనీయమని పేర్కొన్నారు.

క్రైం కార్నర్..

కడుపునొప్పి తాళలేక ఆత్మహత్య

ముసునూరు, అక్టోబరు 2: కడుపునొప్పి తాళలేక పురుగుల మందు తాగిన వ్యక్తి బుధవారం మృతి చెందిన సంఘటనపై హెడ్ కానిస్టేబుల్ విజయకుమార్ కేసు నమోదు చేశారు. బసవరపుపాడుకు చెందిన కోసూరి శివకృష్ణ (39) కొద్దికాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. బుధవారం తెల్లవారుజామున కడుపునొప్పి తీవ్రంగా రావడంతో ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బంధువులు ఆయనను నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

డ్రెయిన్లో పడి వృద్ధుడి మృతి

కైకలూరు, అక్టోబరు 2: ప్రమాదవశాత్తు ఓ వృద్ధుడు డ్రెయిన్లో పడి మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం కైకలూరు మండలం వింజరం గ్రామానికి చెందిన బొడ్డు ప్రసాద్ (70) కంటి ఆపరేషన్ చేయించుకునేందుకు కావాల్సిన కాగితాల కోసం మంగళవారం కైకలూరు వచ్చాడు. ఫైర్ ఆఫీస్ పక్కన ఉన్న డ్రైనేజీ గోడపై కూర్చున్న అతను ప్రమాదవశాత్తు డ్రెయిన్లో పడి మృతి చెందాడు. బుధవారం ఉదయం స్థానికులు గమనించి పోలీసులకు తెలపగా వారు మృతదేహాన్ని వెలికితీశారు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కైకలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు సీఐ పి. కృష్ణ తెలిపారు.

లారీలు ఢీ... ముగ్గురికి తీవ్ర గాయాలు

నూజివీడు టౌన్, అక్టోబరు 2: నూజివీడు మండలం దేవరగుంట అడ్డరోడ్డు వద్ద రెండు లారీలు ఢీ కొని ముగ్గురు తీవ్ర తీవ్రగాయాలపాలయ్యారు. హనుమాన్ జంక్షన్ వైపు నుంచి వస్తున్న లారీ, నూజివీడు వైపు వస్తున్న మరో లారీని ఢీ కొట్టడంతో డ్రైవర్లిద్దరూ తీవ్ర గాయాలపాలయ్యారు. అదే సమయంలో ద్విచక్ర వాహనంపై వస్తున్న వ్యక్తి వెనుక నుంచి లారీని ఢీ కొట్టడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను నూజివీడు రూరల్ ఎస్సై లక్ష్మణ్ బాబు ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాల్వలోకి వ్యాన్ బోల్తా

మండవల్లి, అక్టోబరు 2 : మండవల్లి మండలం పెరికేగూడెం శివారులో వ్యాను కాల్వలోకి దూసుకెళ్లడంతో లారీ డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం రామవరప్పాడు బల్లివారి వీధికి చెందిన విన్నకోట రవి మంగళవారం రాత్రి భీమవరం నుంచి లారీలో స్క్రాప్‌తో విజయవాడ బయలుదేరాడు. రాత్రి 9.30 గంటల సమయంలో వ్యాన్ కెనాల్‌లోకి దూసుకుపోయి బోల్తా పడింది. వ్యాను క్యాబిన్లో డ్రైవర్ ఇరుక్కుపోవడంతో స్థానికుల సమాచారం మేరకు ఎస్సై రామచంద్రరావు సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని ఎక్స్‌కవేటర్లతో బాధితుడిని బయటకు తీశారు. అనంతరం క్షతగాత్రుడిని గుడివాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

మహిళను వేధిస్తున్న వ్యక్తిపై కేసు

కలిదిండి, అక్టోబరు 2 : మహిళపై లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మట్టగుంట గ్రామానికి చెందిన రేవు శ్రీనివాసరావు (42) మండలానికి చెందిన మహిళపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడు. దీంతో బాధితురాలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయటంతో ఏఎస్ఐ వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



కైకలూరులో కేక్ కట్ చేస్తున్న కామినేని



ముసునూరులో గాంధీ చిత్రపటం వద్ద నివాళి



చాట్రాయిలో గాంధీజీ చిత్రపటానికి నివాళులు



అన్నవరంలో గాంధీజీకి నివాళులు



నూజివీడులో నివాళులర్పిస్తున్న ముద్దరబోయిన



ఆగిరిపల్లిలో శాఖాహార ర్యాలీ

మహాత్ముడికి ఘన నివాళి

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

కైకలూరు, అక్టోబరు 2: గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి అని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. బుధవారం గాంధీ జయంతి సందర్భంగా కైకలూరులోని గాంధీ విగ్రహానికి కూటమి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. అనంతరం కైకలూరు సర్పంచ్ డీఎం నవరత్నకుమారి అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 15వ ఆర్థిక సంఘం నిధులతో పాటు అనేక రకాలుగా గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తోందన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యానికి వైసీపీ ప్రభుత్వం తూట్లు పొడిచిందన్నారు. పంచాయతీ నిధులను సైతం పక్కదారి పట్టించిందన్నారు.

ముదినేపల్లి: ముదినేపల్లి శివారు అన్నవరంలో గాంధీజీ విగ్రహం చెయ్యి విరిగిపోయి, కర్ర కూడా లేకుండా కళావిహీనంగా మారడంతో ఇటీవల ఆ గ్రామానికి చెందిన ప్రైవేట్ టీచర్ కొత్తూరు వెంకట సుబ్బారావు విగ్రహాన్ని బాగు చేయించారు. దీంతో ఎంతో కాలంగా మరుగున పడిన గాంధీ జయంతి వేడుకలను తిరిగి ఈ ఏడాది నుంచి ప్రారంభమయ్యాయి. దాత సుబ్బారావు ఆధ్వర్యంలో సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ, కూటమి నాయకులు మహాత్ముడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గురజ జడ్పీ హైస్కూల్‌లో హెచ్‌ఎం జి.కృష్ణమోహన్ ఆధ్వర్యంలో లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మండవల్లి: మండవల్లి గాంధీ ఆశ్రమంలో గాంధీ విగ్రహానికి ఎన్డీయే నాయకులు నివాళులర్పించారు. ఎండోమెంట్ ఈఈ దివ్యశ్రీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎన్డీయే నాయకులు ముళ్లపూడి సత్తిబాబు, కేవీవీ ప్రసాద్, బండి రంగారావు, పసుపులేటి నాంచారయ్య, నల్లిపోయిన రాజేష్, మండవల్లి సర్పంచ్ మెండా ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

కలిదిండి: తహసీల్దార్ రామకృష్ణ, సర్పంచ్ మారుతి ప్రసన్నలు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పారిశుధ్య కార్మికులను సత్కరించారు. పంచాయతీ కార్యాలయాల్లో గ్రామసభలు నిర్వహించారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలపై అవగాహన ర్యాలీలు నిర్వహించారు.

నూజివీడు టౌన్: నూజివీడు పట్టణం, మండలంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూజివీడు పెద్దగాంధీ బొమ్మ సెంటర్లో పలువురు గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి టీడీపీ నాయకులు నివాళులర్పించారు. నూజివీడు పట్టణ టీడీపీ అధ్యక్షుడు మల్లిశెట్టి జగదీష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గా ప్రసాద్, కౌన్సిలర్లు పాల్గొన్నారు. జనసేన కార్యాలయంలో జనసేన సమన్వయకర్త బర్మా ఫణిబాబు గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నూజివీడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు బి.డి రవికుమార్, పరిమి సాగర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. నూజివీడు ట్రిపుల్ ఐటీలో డైరెక్టర్ అమరేంద్రకుమార్, ఎంపీడీవో కార్యాలయంలో సి.రాఘవేంద్రనాథ్‌లు గాంధీజీ చిత్ర పటాలకు నివాళులర్పించారు. గ్రామ స్వరాజ్య స్థాపనే గాంధీజీకి నిజమైన నివాళి అని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. నూజివీడులోని తన కార్యాలయంలో గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. పట్టణ బీజేపీ ఆధ్వర్యం లో గాంధీ జయంతిని, స్వచ్ఛ భారత్ ను నిర్వహించారు. పెద్ద గాంధీ బొమ్మ సెంటర్లో పట్టణ బీజేపీ అధ్యక్షుడు బోను అప్పారావు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

నూజివీడు: నూజివీడు సబ్ జైల్లో 2వ అదనపు జూనియర్ సివిల్ న్యాయాధికారి ఎస్.శివ పార్వతి అధ్యక్షతన వేడుకలు నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఇందుపల్లి సత్య ప్రకాష్, న్యాయవాది అర్జున్‌రావు, జైల్ సూపరింటెండెంట్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ముసునూరు: గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్ కొండేటి విజయలక్ష్మి యుర్మియా, ఎంపీడీవో జి.రాణి అన్నారు. ముసునూరు మండల కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మెయిన్ సెంటర్‌లో ఉన్న గాంధీజీ విగ్రహానికి టీడీపీ మండల అధ్యక్షుడు దేవినేని ధలరాం, బీజేపీ గ్రామ ఉపాధ్యక్షుడు గుడివాడ వెంకటేశ్వరరావు, తెలుగుయువత నాయకులు కొండేటి ఉదయ్‌కిరణ్, తులిమెల్లి రంగరావు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించి మిఠాయిలను పంచారు. అనంతరం సంపద కేంద్రాల వద్ద స్వచ్ఛతా హీ సేవ గ్రామ సభలు నిర్వహించి సంపద సృష్టికి చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించి, ప్రతిజ్ఞ చేయించారు. ఈవోపీఆర్డీ ఎస్వీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆగిరిపల్లి: ఆగిరిపల్లి పంచాయతీ ఈవో బొల్లినేని ప్రసాద్ ఆధ్వర్యంలో పెద్దకొటాయి ముందు కళాజాత నిర్వహించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల మానవాళికి కలిగే ముప్పును వివరించారు. ఇన్‌చార్జ్ ఎంపీడీవో అబ్దుల్ సలాం, సర్పంచ్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఆగిరిపల్లి గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ఆర్యవైశ్య మండల నాయకుడు నరసింహ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆగిరిపల్లి బ్రాహ్మణ వీధిలో గల గరికపాటి పిరమిడ్ ధ్యాన మందిరం శాకాహార ర్యాలీ నిర్వహించింది.

చాట్రాయి: మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాలు, పాఠశాలల్లో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వచ్ఛ భారత్ దివస్ సందర్భంగా వీధులు శుభ్రం చేశారు. జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి మందపాటి బసవారెడ్డి, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు
IN THE COURT OF THE HON'BLE CIVIL JUDGE (JUNIOR DIVISION) : AT KAKIKALUR
O.S. NO. 221/2022

Between :
Madem Rupa Sri .... Plaintiff.
AND
1. Manepalli Venkata Subrahmanyam
2. Manepalli Subba Lakshmi.
3. Manepalli Venkata Veera Hanuman .... Defendants.

To,
D1. Manepalli Venakata Subrahamanyam, S/o. Venkateswara Rao,
D2. Manepalli Subba Lakshmi, W/o. Venkata Subrahmanyam,
D3. Manepalli Venkata Veera Hanuman, S/o. Venkata Subrahmanyam,
The defendants 1 to 3 are reisiding at S.R.P. Agraharam Village, Kalidindi Mandal, Eluru District, Kaikalur JCJC.,

పై నెంబరు దావాను వాది ప్రతివాదుల పై ప్రాంసరీ నోటు బాకీ నిమిత్తం దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 1 టూ 3 ప్రతివాదులకు శ్రీ కోర్టు వారి నుండి ఎన్నిసార్లు దావా సమన్లు మరియు ఐ.ఏ.నెం.411/2022 రులో నోటీసులు పంపినను 1 టూ 3 ప్రతివాదులు పుచ్చుకొనక కాలయాపన చేయుచున్నందున పబ్లికేషన్ ద్వారా దావా సమన్లు మరియు ఐ.ఏ.నెం. 411/2022రులో నోటీసులు అమలుకు శ్రీ కోర్టువారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. సదరు ఉత్తర్వుల ప్రకారం మీరు ది. 18-10-2024వ తేదీన ఉదయం గం. 10 : 30 ని.లకు పై కోర్టు నందు స్వయముగా గానీ, వకీలు గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలున్న తెలుపుకొనవలెను. లేనియెడల మీపరోక్షమున తదుపరి ఉత్తర్వులు పొందబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది : 18-10-2024
పి. పవన్‌కాంత్, వాది తరఫు న్యాయవాది
సెల్ : 94903 39161.

పబ్లిక్ నోటీసు
IN THE COURT OF THE HON'BLE CIVIL JUDGE (JUNIOR DIVISION):: AT KAIKALUR.
O.S.No. 210/2022

Between:
Posina Venkateswara Rao. ...Plaintiff.
And
Manepalli Venkata Subrahmanyam. ...Defendant.

To,
D1, Manepalli Venkata Subrahmanyam,
S/o. Venkateswara Rao,
R/o. S.R.P Agraharam Village,
Kalidindi Mandal, Eluru District,
Kaikalur JCJC.,

పై నెంబరు దావాను వాది ప్రతివాదిపై ప్రాంసరీ నోటు బాకీ నిమిత్తం దాఖలు చేసియున్నారు. సదరు దావాలోని ప్రతివాదికి శ్రీ కోర్టువారి నుండి ఎన్నిసార్లు దావా సమన్లు మరియు ఐ.ఏ.నెం.389/2022రులో నోటీసులు పంపినను ప్రతివాది పుచ్చుకొనక కాలయాపన చేయుచున్నందున పబ్లికేషన్ ద్వారా దావా సమన్లు మరియు ఐ.ఏ.నెం. 389/2022 రులో నోటీసులు అమలుకు శ్రీ కోర్టువారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. సదరు ఉత్తర్వుల ప్రకారం మీరు ది. 18.10.2024వ తేదీన ఉదయం 10:30 గం.లకు పై కోర్టు నందు స్వయముగా గానీ, వకీలు గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలున్న తెలుపు కొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తదుపరి ఉత్తర్వులు పొందబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: **18.10.2024**
పి.పవన్‌కాంత్, వాది తరుపు న్యాయవాది,
ఫోన్ నెం. 9490339161.

జాతీయ రాజకీయాలను మార్చిన ఘనత టీడీపీదే



మాట్లాడుతున్న మంత్రి పార్థసారథి

నూజివీడు, అక్టోబరు 2: తెలుగుదేశానికి ముందు ఆ తరువాత అనేలా రాజకీయాలను మార్చిన ఘనత జాతీయ స్థాయిలో ఒక్క టీడీపీకే దక్కుతుందని, రాష్ట్ర గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు రోటరీ క్లబ్‌లో పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ 65 లక్షల సభ్యత్వాలు ఉన్న పార్టీ ఒక్క తెలుగుదేశం పార్టీనే అన్నారు. గతంలో నూజివీడు నియోజకవర్గంలో 35 వేల సభ్యత్వాలు ఉండగా, వాటిని రూ.80వేలకు పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందన్నారు. టీడీపీ నాయకులు నూతక్కి వేణుగోపాలరావు, అట్లూరి రమేష్, నూజివీడు మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్, నూజివీడు మండల, పట్టణ అధ్యక్షులు ముసునూరి రాజా, మల్లిశెట్టి జగదీష్, ముసునూరు మండల అధ్యక్షుడు ధలరామ్, ఎస్సీసెల్ అధ్యక్షుడు హరికోటి సంగీతరావు తదితరులు పాల్గొన్నారు.

ఐదేళ్లుగా కాల్వల అభివృద్ధి శూన్యం : కామినేని

కైకలూరు, అక్టోబరు 2: ఐదేళ్లుగా పంట, మురుగు కాలువలు అభివృద్ధి చేయకపోవడంతో అధ్వానంగా మారాయని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. బుధవారం కైకలూరు మండలం ఆగ్రహారం వద్ద పుల్లవ డ్రైన్ పూడిక తీత పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల సమన్వయలోపం, గత పాలకుల నిర్లక్ష్యం వల్ల కైకలూరు ప్రాంతం ముంపుకు గురైందని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. 165వ జాతీయ రహదారి నిర్మాణంలో పుల్లవా డ్రైన్‌పై నిర్మిస్తున్న వంతెన వద్ద మట్టి దిబ్బలు అడ్డుగా ఉండి నీటి ప్రవాహానికి అవరోధంగా ఉందన్నారు. 24 కిలోమీటర్ల పొడవునా ఉన్న పుల్లవా డ్రైన్ పూర్తిగా కిక్కిస, తూడు చెత్తతో పూడుకుపోయిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం వద్ద నిధులు కొరత ఉండడంతో రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సొంత నిధులతో పుల్లవా డ్రైన్ పూడికతీత పనులు ప్రారంభించామన్నారు. డ్రైన్ ఆధునికీకరణతో ముంపు బారిన పడకుండా శాశ్వత చర్యలు చేపడుతున్నామన్నారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠలరావు, టీడీపీ నేతలు పెన్మెత్స త్రినాథరాజు, ఎండీ జానీ, పూల రామచంద్రరావు, పేరిచర్ల ప్రసాదరాజు, పొత్తూరి వాసురాజు, జనసేన నాయకుడు కొల్లి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఇంజన్ సర్కార్‌తో సుపరిపాలన

ఎంపీ పురందేశ్వరి



ద్వారకాతిరుమల, అక్టోబరు 2: రాష్ట్రంలో గత ఐదేళ్లుగా కుంటుబడిన అభివృద్ధిని డబుల్ ఇంజన్ సర్కార్ గాడిలో పెడుతూ సుపరిపాలన అందిస్తోందని రాజ మహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. ద్వారకాతిరుమలలో రూ.1.50 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఆమె గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు, మాజీ మంత్రి కెఎస్ జవహర్‌లతో కలసి శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం వద్ద డ్వాక్రా మహిళలకు చెక్కులు పంపిణీ చేశారు. ఇటీవల రాష్ట్రంలో సంభవించిన వరదలకు కేంద్రం నుంచి రూ.1400 కోట్లు సాయాన్ని అందించామన్నారు. ఉదయం చిన వెంకన్న ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. అర్చకులు వారికి శ్రీవారి శేషవస్త్రాలను అందించి వేదాశీర్వచనం పలికారు. ఆలయ అనువంశిక ధర్మకర్త ఎస్వీ నివృతరావు వారికి స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు.

ఫెన్సింగ్ తొలగించాలని ధర్నా

చాట్రాయి, అక్టోబరు 2: తమ వీధిలో దారికి అడ్డుగా వేసిన ఫెన్సింగ్ తొలగించాలని కోటపాడు గ్రామానికి చెందిన బాధితులు బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. తమ కుటుంబాలు 50 ఏళ్ళ నుంచి నడుస్తున్న వీధి దారి తమకు చెందినది అని ఓ వ్యక్తి దారికి అడ్డుగా ఫెన్సింగ్ వేయటం వల్ల తాము ఇళ్ళ నుంచి బయటకు రాలేకపోతున్నామని బాధితులైన చీపు ధర్మారావు, నాగరాజు, వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు తమకు న్యాయం చెయ్యాలని కోరారు.

నిత్యావసరాల ధరలు తగ్గించాలని..

కలిదిండి, అక్టోబరు 2: నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని కోరుతూ కలిదిండిలో బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ధర్నా నిర్వహించారు. కూరగాయలు, డీజిల్, పెట్రోల్, గ్యాస్, బియ్యం, కందిపప్పు, నూనె ధరలు నియంత్రించకపోతే ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పి.రామకృష్ణ, శేషపు మహంకాళిరావు, సోమయ్య భాస్కరరావు, వెంకటేశ్వరరావు, జ్ఞానేష, డి.సత్యనారాయణ, జయదీప్తి, సక్కు భాయి, వరలక్ష్మి, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.